VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డునెం A 193

విశాలాంధ్ర

నెం6027

సంపుటి 7 * విజయవాడ శుక్రవారం ఆషాఢం 13-1880 [జూలై 4.1958] * సంచిక 104

సుప్రీంకోర్టు పూర్తి అధికారం క్రిందకు జమ్ము, కాశ్మీర్‌లు

ప్రజాస్వామ్య జాతీయసభ ప్రతిపాదన

శ్రీనగర్, జూలై 3

సుప్రీంకోర్టు అధికారాన్ని యావత్తు జమ్ము, కాశ్మీర్‌లకు వర్తింపచేయాలనీ, అనుమతి పత్రాలద్వారానే కాశ్మీర్‌లోకి ప్రవేశం యిచ్చే పద్ధతిని రద్దుచేయాలనీ తాము వచ్చే శాసనసభలో ప్రతిపాదించ దలచినట్లు కాశ్మీర్ ప్రజాస్వామిక జాతీయమహాసభ ప్రతినిధి తెలిపారు.

శ్రీ నంబూద్రిపాద్ శ్రీ నెహ్రూల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు

న్యూఢిల్లీ, జూలై 3

[illegible] గురించి కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ చేసిన ప్రకటనను [illegible] తాను ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నానని ప్రధాని నెహ్రూ నేడు పత్రికా విలేకరుల గోష్టిలో అన్నారు. ఈ సమస్యపై ప్రాథమిక అభిప్రాయ భేదాలు ఉన్నాయనని శ్రీ నెహ్రూ అన్నారు.

యూనివర్సిటీలలో ప్రజాస్వామ్యానికి స్వస్తిచెప్పే బిల్లులు

ఆంధ్ర శాసనసభలో ప్రతిపక్షఉపనాయకులు శ్రీ రావి నారాయణరెడ్డిగారి నిశితవిమర్శ

డబ్బుపెట్టి సెనేట్‌ను పూర్తిగా కొనివేయగల అవకాశాలు కల్పించరాదని హెచ్చరిక

ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా యూనివర్శిటీల బిల్లులపై శాసనసభలో చర్చ

['విశాలాంధ్ర' విలేఖరి]

హైదరాబాదు, జూలై 2

ఉస్మానియా, ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల బిల్లులలో వైస్ ఛాన్సలర్‌లను నామినేట్ చేసే పద్ధతిని ప్రవేశపెట్టడాన్నీ, డబ్బు ఎంతఎక్కువయిస్తే అంతఎక్కువ కాలం ప్రాతినిధ్యాన్ని సెనేటులో కల్పించే అవకాశాన్నీ, నేడు శాసనసభ సమావేశంలో ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ రావి నారాయణరెడ్డిగారు తీవ్రంగా ఖండించారు.

ఆంధ్రదేశంలో వున్న ఉస్మానియా, ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలనిర్వహణకు సంబంధించిన చట్టాలను సవరించుతూ నేడు విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు శాసనసభలో మూడు బిల్లులను ప్రవేశపెట్టారు.

బిల్లులు మూడైనా, వాటిల్లోని అంశాలు దాదాపు ఒకటిగానే వున్నాయి. కాబట్టి బిల్లులన్నింటినీ కలిపి చర్చకు తీసుకోవడం బాగుంటుందని ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారు సూచించగా అందుకు విద్యామంత్రి అంగీకరించారు.

విద్యామంత్రి ఈ మూడు బిల్లులను ప్రవేశపెడుతూ, చాల పరిశీలనచేసిన తర్వాత, ఉన్న మంచి సంతా ఈ మూడింటిలోనూ పొందుపరిచామని చెప్పుకొన్నారు.

విశ్వవిద్యాలయాల్లో పనిచేసే వారికి పింఛను, ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాలు కల్పించడం బిల్లులో ఒక విశేషమని చెప్పారు. ముఖ్యమైన మార్పులను వివరించకుండానే మంత్రిగారు తమ ఉపన్యాసం ముగించారు.

శ్రీ రావి నారాయణరెడ్డిగారు బిల్లులపై చర్చను ప్రారంభిస్తూ యిలా ప్రసంగించారు:

మంచి విషయాలన్నీ పేర్చి కూర్చి యీ బిల్లులను తయారుచేశామని మంత్రిగారు అంటున్నారు. కాని, చాల అవాంఛనీయమైన విషయాలన్నీ వీటిలో ఉన్నాయని చెప్పవలసి వస్తుంది.

ఆంధ్ర, శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయాల్లో వైస్‌ఛాన్సలర్లను ఎన్నుకొనేపద్ధతిని తీసివేస్తున్నారు. ఉస్మానియాలో ఢిల్లీపద్ధతంటూ కొత్తగా ఒకటి తెచ్చిపెడుతున్నారు. గవర్నరుకు కొన్ని పేర్లను సూచిస్తారట. వాటిలోనుంచి ఆయన ఒకరిని ఎంచుకోవడమో, లేక ఆ జాబితాను తిరగకొట్టి వేరొకరిని ఎంచుకోవడమో జరుగుతుంటుంది. ఇదట ఢిల్లీ పద్ధతి.

తప్పుడు దన

వైస్‌ఛాన్సలర్ ఎన్నిక జరిగితే రాజకీయాలు వస్తాయని ఒక వాదన లేవదీశారు. గవర్నరుగారు మంత్రివర్గానికి లోబడి పనిచేసేవారే కదా. కాబట్టి రాజకీయాలు ప్రవేశించవని హామీ ఎక్కడ? గవర్నరుగారికి సూచించే పేర్లలో సెనేటు సూచించేవి కొంతు ఉంటాయి. అప్పుడు రాజకీయాలు ప్రవేశించవా?

అసలు యీ బిల్లు ప్రవేశపెట్టడానికి పూర్వము ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలరుగా శ్రీ డి.సదాశివరెడ్డిగారిని నామినేటు చేయడంవల్ల ఈ గందరగోళంమంతా ఏర్పడింది.

వ్యక్తిగతంగా శ్రీ రెడ్డిగారిని గురించి మాకు అయిష్టమేమీలేదు. కాని, వారిని నియమించడంలో ఒక పొరపాటు జరిగింది. ఆ పొరపాటును కొనసాగించేందుకు ఇప్పుడు పూనుకుంటున్నారు. ఆ రోజుల్లో ఈ విషయంపై పూర్వం ముఖ్యమంత్రిగారు విద్యార్థుల [illegible] మరచిపోలేను [illegible].

ఏది ఏమైనా నామినేట్ చేయడం కన్నా ఎన్నిక ఉత్తమమైన పద్ధతి కాబట్టి సెనేటునుండి వైస్‌ఛాన్సలర్‌ను ఎన్నుకోవాలి.

పెద్దజీతాలు తగ్గించమని ప్రజలు ఆందోళన చేస్తున్న రోజుల్లో వైస్ ఛాన్సలర్ గారికి రెండువేల రూపాయలు జీతం నిర్ణయించడమే కాకుండా, దానిని బిల్లులోకూడా యిరికించడం అన్యాయం. ఇది యితర విశ్వవిద్యాలయాల్లో ఎక్కడా లేదు. ఇంత పెద్ద జీతాలు నిర్ణయిస్తున్న ఈ ప్రభుత్వానికి పొదుపు ఆశయం ఎంతమాత్రమూ లేదని స్పష్టమవుతూంది.

సెనేట్‌లో డబ్బుకి ప్రాతినిధ్యం

డబ్బు ఇచ్చినవారికి సెనేట్‌లో ప్రాతినిధ్యం ఇవ్వడమనేది పెద్ద పొరపాటు. మూడువేలు ఇచ్చినవారికి ఒక సంవత్సరం, పదినుండి ఇరవై ఐదువేలు ఇచ్చినవారికి [illegible] ప్రాతినిధ్యం

(మిగతా 4వ పేజీ)

అమెరికా అటార్నీ జనరల్ ప్రకటనకు రష్యా అసమ్మతి

మాస్కో, జూలై 2

అమెరికా అటార్నీ జనరల్ విలియం రోజర్స్ తమ దేశంపట్ల శత్రుత్వ ప్రకటనలు చేశారని రష్యా నేడు అమెరికాకు అసమ్మతి తెలిపింది.

సోవియట్ విదేశాంగ మంత్రి ఆంద్రీ గ్రోమికో అమెరికా రాయబారి లెవెల్లిన్ థాంప్సన్‌కు ఈ అసమ్మతి పత్రం అందజేశారని టాస్ వార్తాసంస్థ నేడు తెలియజేసింది.

అమెరికాపై పెద్ద పెట్టున దురాక్రమణ చేయడానికి సోవియట్ సర్వశక్తులను సమీకరిస్తోందనీ, అందుచేత సోవియట్‌ను తుడిచిపెట్టాలనీ, అమెరికా అటార్నీ జనరల్ చికాగోలో జూన్ 21న అన్న మాటలు పూర్తిగా అసందర్భంగానూ, అభ్యంతరకరమైనవిగానూ ఉన్నవని గ్రోమికో పేర్కొన్నారు. ఈ అసందర్భ ప్రకటనను రష్యా పరిగణించి అమెరికా అటార్నీ జనరల్ [illegible] పూర్తిగా [illegible] గ్రోమికో [illegible].

ధేవార్ విడుదల కోరుతూ నెహ్రూ వద్దకు రాయబారం

న్యూఢిల్లీ, జూలై 2

ఫార్వర్డ్‌బ్లాక్ ఉపాధ్యక్షుడు శ్రీ ముత్తులింగ థేవార్‌ను విడుదల చేయవలసిందిగా అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ తరఫున ఒక రాయబారవర్గం ప్రధాని నెహ్రూను నేడు కలుసుకొంది. అప్పటి సంఘటనలను గురించి న్యాయవిచారణ జరిపించవలసిందని కూడ వీరు కోరారు.

జెనీవా సమావేశం శుక్రవారం వరకు వాయిదా?

కొద్దిపాటి ప్రతిష్టంభన ఏర్పడినట్లు అభిజ్ఞవర్గాల వార్తలు

జెనీవా, జూలై 2

అణ్వస్త్ర పరీక్షల్ని ఏవిధంగా కనుగొనాలనే విషయమై ఇక్కడ సమావేశమవుతున్న పాశ్చాత్య దేశాల నిపుణులు శుక్రవారంనాటివరకు చర్చలను వాయిదా వేసినట్లు నేడు ప్రకటించారు. అయితే శుక్రవారంనాటివరకు ఈ నిపుణులు సమావేశం కాకపోవడానికిగల కారణాలేమిటో మాత్రం ఏమీ వివరించలేదు.

బహుశా ఈ నిపుణులంతా తమ తమ ప్రభుత్వాలతో సంప్రదిస్తారని తెలుస్తోంది. ఇదే సందర్భంలో పశ్చిమదేశాల ప్రతినిధివర్గాలతో [illegible] సమావేశాలను జరుపుతుంటారని వార్తలు తెలుపుతున్నాయి.

సమావేశాన్ని ఒక రోజుపాటు వాయిదా వేయడమంటే నిపుణుల చర్చలలో కొద్దిపాటి ప్రతిష్టంభన ఏర్పడినట్లు భావించవచ్చునని యిక్కడి అభిజ్ఞవర్గాలవారు చెపుతున్నారు.

(మిగతా 2వ పేజీలో)

అధ్యక్షుడు ఐక్ కు క్రుశ్చేవ్ క్రొత్తలేఖ

వాషింగ్టన్, జూలై 2

అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవర్‌కు నేడు సోవియట్ ప్రధాని నికిటా క్రుశ్చేవ్ సరికొత్త లేఖ నొకదాన్ని పంపారు. అంతర్జాతీయ ఉద్రిక్త వాతావరణాన్ని సడలించేందుకు ఈలేఖ ఒక నూతన దారిని ప్రసాదించిందని సోవియట్ రాయబార కార్యాలయ ప్రతినిధి ఒకరు తెలిపారు.

వాషింగ్టన్‌లోని సోవియట్ రాయబార కార్యాలయ ప్రతినిధి [illegible] క్రుశ్చేవ్ వ్రాసిన లేఖను అమెరికా విదేశాంగ శాఖకు అందజేశారు.

"అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించి ప్రపంచంలో శాంతి వాతావరణాన్ని నెలకొల్పడంలో ఈలేఖ ఒక నూతన దారిని [illegible]"దని ఆ ప్రతినిధి తెలియజేశారు.

ఈలేఖలో ఒక "నూతనసమస్య"ను గూర్చి చర్చించబడిందని తెలియజేశారుగాని, ఆ సమస్య ఏమిటో ఆయన వివరించలేదు.

క్రుశ్చేవ్ వ్రాసినలేఖ అంత పెద్దదేమీ కాదని [illegible] తెలిపారు. లేఖలో వివరించబడ్డ ఆ ప్రధాన సమస్య ఏమిటో చెప్పవలసిందిగా విలేఖరులు ఆయనను ప్రశ్నించారు. "ఈ క్షణంలో ఇంతకంటే నేను

(మిగతా 2వ పేజీలో)

యూనివర్శిటీ బిల్లులపై చర్చ:

ఇద్దరు మాజీమంత్రుల నిశిత విమర్శ

మంత్రులు చేసిన వాగ్దానాలను భంగపర్చారని ఆక్షేపణ

('విశాలాంధ్ర' విలేఖరి)

హైదరాబాద్, జూలై 3

ఆంధ్ర శాసనసభలో యూనివర్శిటీ బిల్లు పై చర్చలో పాల్గొన్న ఇద్దరు మాజీ మంత్రులు, డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ గోపాలరావు ఎక్బోటేగార్లు బిల్లులను నిశితంగా విమర్శించారు.

ఇంతకుముందు చేసిన వాగ్దానాలను మంత్రులు ఉల్లంఘించారనీ, యూనివర్శిటీ వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యం మితిమీరిపోతున్నదనీ, యూనివర్సిటీల స్వపరిపాలనాధికారాలు [illegible] తయారవుతున్నవనీ వారు ఆక్షేపించారు.

ఈ సంవత్సరం ఆదిలో ఉస్మానియా విద్యార్థులకు తాను ఇచ్చిన హామీలన్నీ బిల్లులో పొందుపర్చబడినవని హోంశాఖామంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డిగారు శాసనసభలో చెప్పగా, సభలో [illegible] పూర్వమైన [illegible] చేసినవి

శ్రీ గోపాలరావు ఎక్బోటే విమర్శ

ఇంతకుముందున్న ఉస్మానియా యూనివర్సిటీ చార్టర్‌కన్నా ఈ బిల్లు మరింత అప్రజాస్వామ్యంగా వుందని మాజీమంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటే తన ప్రసంగంలో విమర్శించారు.

యూనివర్సిటీకి సంబంధించిన సెనేట్, ఉపాధ్యాయసంఘం వంటివి ఈ బిల్లులోని అంశాలను తీవ్రంగా విమర్శించినప్పటికీ, ఆ విమర్శలను ప్రభుత్వం లక్ష్యపెట్టినట్లు కానరాదు.

డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణ జన్మించిన ఆంధ్రదేశంలోని యూనివర్సిటీలకు ఇలాంటి గతి పట్టటం [illegible] ఈ బిల్లులను కనుక డాక్టర్ రాధాకృష్ణకు చూపిస్తే "నీవుకూడానా బ్రూటస్" అని ఆయన విస్మయం ప్రకటించవచ్చుననీ శ్రీ ఎక్బోటే తన ప్రసంగంలో పేర్కొన్నారు.

సెనేట్ [illegible] విద్యావేత్తలను [illegible] అంతేకాని, [illegible] సెనేట్ [illegible] నింపేస్తే, యూనివర్సిటీలకు [illegible] ఆస్కారముండదు, ప్రభుత్వానికి ఉపాధ్యాయులపట్ల విశ్వాసం లేనట్టున్నది. అందుకే విద్యతో ఎట్టిసంబంధం లేని హెచ్చుమంది వ్యక్తులతో సెనేట్‌ను నింపటానికి ప్రభుత్వం ఈ బిల్లులో అవకాశం ఏర్పరచుకొన్నదని శ్రీ ఎక్బోటే ఆక్షేపించారు.

డాక్టర్ చెన్నారెడ్డి ప్రసంగం

ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పదవికి ఎన్నిక పద్ధతి ఏర్పాటు చేస్తానని ఒకానొక మంత్రిగారు లోగడ హామీయిచ్చి, ఇప్పుడు ఆ హామీ యివ్వలేదని నిరాకరిస్తున్నారని డాక్టరు చెన్నారెడ్డి తమ ప్రసంగంలో విమర్శించారు.

ఆంధ్ర, తిరుపతి యూనివర్సిటీలలోకూడా వైస్‌ఛాన్సలర్ ఎన్నిక పద్ధతి వుండకూడదంటే, [illegible] ఉస్మానియా యూనివర్సిటీ కూడా [illegible] ప్రభుత్వం భావించినట్టున్నది.

వైస్‌ఛాన్సలర్‌లను నామినేట్ చేసే పద్ధతి ప్రవేశపెట్టితే, అది చివరకు ఎలా పర్యవసిస్తుందో, మొన్న ఎగువసభకు గవర్నరుగారి నామినేషన్లనుబట్టి సులభంగా గ్రహించవచ్చునని డాక్టరు చెన్నారెడ్డిగారు చెప్పారు.

[illegible] ప్రజాస్వామ్యం [illegible] పద్ధతిని [illegible] ఎన్నిక పద్ధతిని ప్రవేశపెట్టాలని ఆయన సూచించారు. ఈ విషయంలో పట్టింపులు, ప్రతిష్టలకు ఆస్కారం లేదు.

దానధర్మాలు చేసే దానశీలురు తాము కాకుండా తమ ప్రతినిధులను సెనేట్‌కు పంపాలనటం చాలా విపరీతంగా వుంది. విద్యార్థి సంఘాలకు కూడా సెనేట్‌లో ప్రాతినిధ్యం వుండాలి.

కాంగ్రెసు నాయకులకు గౌరవ పట్టాల ప్రదానం చేయరాదన్న సత్సాంప్రదాయాన్ని మనం ప్రవేశపెట్టాలని డాక్టరు చెన్నారెడ్డిగారు చెప్పారు.

విళంబినామ సంవత్సర
చాంద్రమాన ఆషాఢమాసం
బహుళ తదియ ఉ॥ 10 - 3
శ్రవణం ఉ॥ 8 - 30

విశాలాంధ్ర

శుక్రవారం 4-7 58
శకమాన ఆషాఢం 13-1880

రుమేనియా సూచన

ప్రస్తుత ప్రపంచమార్కెటు ధరకన్న తక్కువకు 2 లక్షల టన్నుల కిరసనాయిల్‌నూ, ఒకలక్ష టన్నుల హైస్పీడ్ డీజిల్ ఆయిల్‌నూ మన దేశానికి సరఫరా చేస్తానని రుమేనియా సూచించింది.

ఈ సందర్భంలో మన దేశపు నూనె పరిస్థితిని గురించి కొంత తెలుసుకోవడం అవసరం. మన దేశానికి 60 లక్షల టన్నుల నూనె సరఫరా అవసరం కాగా 40 లక్షల టన్నులే ఉత్పత్తి జరుగుతోంది. మిగతా 20లక్షల టన్నుల సరుకు పశ్చిమాసియా నుంచో, ఇండోనేషియా నుంచో దిగుమతి చేసుకోవలసి వస్తున్నది. పెట్రోల్, కిరోసిన్ ఆయిల్, డీజిల్ ఆయిల్ మొదలైన నూనె సరుకును మన దేశంలో ఉత్పత్తి చేయడంలో గాని, విదేశాలనుంచి దిగుమతి చేయడంలోగాని బర్మాషెల్, స్టాండర్డు వాక్యూమ్, కాల్టెక్స మొదలైన ఆంగ్లో-అమెరికన్ కంపెనీలే నేటివరకూ గుత్తాధికారం చలాయిస్తున్నాయి.

మొత్తం మన దేశంలో గల విదేశీ పెట్టుబడిలో అయిదవ వంతు యీ నూనె కంపెనీలలోనే ఉన్నది. ఈ పాశ్చాత్య గుత్తపెట్టుబడిదారీ కంపెనీలు విపరీతలాభాలతో మన దేశాన్ని దోచుకుంటున్నాయి. మనల్ని అనవసరమైన యిబ్బందులకు గూడా గురిచేస్తున్నాయి.

1955 లో ఒక్క బర్మాషెల్ కంపెనీకే 35 కోట్లపైచిలుకు లాభం వచ్చినట్లు ఆ కంపెనీ లెక్కలు విదితం చేశాయి. పైన పేర్కొన్న 3 కంపెనీలకూ ఒక్క సంవత్సరంలో 60 కోట్లు లాభం వచ్చినట్లు కేంద్ర మంత్రి పార్లమెంటులో నిరుడు వెల్లడించారు. తమ గుత్తాధిపత్యాన్ని ఆధారం చేసుకొని యీ కంపెనీలు గతంలో భారత ప్రభుత్వాన్ని విషమపరతులకు ఒప్పించాయి. పెనుగులాడి పెనుగులాడి యీ కంపెనీల లాభాలను కేంద్ర ప్రభుత్వం మొన్నీమధ్యనే కొద్దిగా తగ్గించ కలిగింది.

మన వనర్లను సక్రమంగా వినియోగించుకునేందుకు వీలులేకుండా యీ కంపెనీలు పేచీలు పెడుతున్నాయి. క్రొత్త వనర్లను అభివృద్ధి చేసేందుకు ఒప్పుదలై గూడా కాలయాపన చేస్తున్నాయి.

ప్రస్తుతం మనం దిగుమతి చేసుకునే నూనెలో ఎక్కువ భాగం పశ్చిమాసియా నుంచి వస్తున్నది. అక్కడ పాశ్చాత్య సామ్రాజ్యవాదులు చేసే దుర్మార్గాల దుష్ఫలితాలను మనమూ అనుభవించవలసి వస్తున్నది. ఈజిప్ట్‌పై ఆంగ్లో-ఫ్రెంచి సామ్రాజ్యవాదులు తలపెట్టిన దౌష్ట్యాల ఫలితంగా సూయజ్ కాలువ మూతబడితే మనకూ ఎంతో నష్టం కలిగింది. సామ్రాజ్యవాదుల దుశ్చర్యల ఫలితంగా పశ్చిమాసియా నేటికీ కల్లోల రంగంగానే వున్నది. పాశ్చాత్య కంపెనీల మీద, అక్కడి నూనె మీద కేవలం మనం ఆధారపడటం ప్రమాదకరం.

మన వనర్లను అభివృద్ధి చేసుకోడానికీ, చౌకగా నూనె దిగుమతి చేసుకోడానికీ లాభాపేక్ష లేకుండా తోడ్పాటుకు సోషలిస్టు దేశాలు సిద్ధంగా వున్నాయి. సోవియట్ నిపుణులు, రుమేనియా నిపుణులు పరిశోధించి అస్సాంలోనే గాక ఉత్తరప్రదేశ్లోగూడా నూనె లభ్యమవుతుందని చెప్పారు. పంజాబులో జ్వాలాముఖి అనేచోట నూనెబావుల త్రవ్వకానికి అత్యంత ఆధునికమైన సోవియట్ "టర్బోడ్రిల్" యంత్రం పనిచేస్తూంది.

ఇప్పుడు రుమేనియా చేసిన సూచన ప్రకారం చౌకగా మనకు 3 లక్షల టన్నుల నూనె సప్లయి జరుగుతుంది. తమ గుత్తపెత్తనానికి భంగం కలుగుతుందనే భయంతో యీసూచనను భారత ప్రభుత్వం అంగీకరించకుండా చేసేందుకు పాశ్చాత్య కంపెనీలు అనేక ప్రయత్నాలు చేస్తున్నాయి.

మన దేశ ఆర్థికం, వ్యాపారం, వనర్లూ అభివృద్ధి చేసుకోవడమే తన ఆశయం అని ప్రకటిస్తున్న భారత ప్రభుత్వం యీ పాశ్చాత్య దోపిడీ కంపెనీల ఒత్తిడికి లొంగదనీ, మన దేశానికి ఎంతగానో ఉపకరించే రుమేనియా సూచనను ఆమోదించి ఆర్థికాభివృద్ధిలోనూ, వ్యాపారంలోనూ మనం అవలంబించవలసిన స్వతంత్ర వైఖరిని చాటి చెబుతుందనీ భావిస్తున్నాం.

ఉబ్బసం జబ్బు నివారణకు రష్యాలో సరికొత్త పద్ధతి

లెనిన్‌గ్రాడ్ శాస్త్రజ్ఞునికృషి

మాస్కో, జూలై 2

కొన్ని రకాల ఉబ్బసం, హైపర్‌టోనియా వ్యాధుల్ని నివారించేందుకు గాను పైటార్ బులటోవ్ అనే లెనిన్‌గ్రాడ్ శాస్త్రజ్ఞుడు కొత్తపద్ధతుల్ని కనిపెట్టినట్లు 'టాస్' వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

మామూలుగా ఉబ్బసం, హైపర్‌టోనియాలాంటి జబ్బులు వున్న వ్యాధిగ్రస్తులను పర్వత ప్రాంతాలకో లేక బాగా గాలివచ్చే అడవి ప్రాంతాలకో వెళ్ళమని చెప్పడం మామూలుగా జరుగుతూ వుండేది. ఎందుచేతనంటే ఆయా ప్రాంతాల్లో సహజ సిద్ధమైన రేడియో ధార్మిక శక్తిగల గాలివీస్తుంది ఉదాహరణకు ఉత్తర కాకసస్‌లోని కిస్లోవడ్స్క ప్రాంతంలో ఈసందర్భంలో సత్ఫలితాలే చేకూరాయని రష్యన్ శాస్త్రజ్ఞులు చెపుతున్నారు.

ప్రత్యేక ఎలక్ట్రిక్ యంత్రం

ఊపిరితిత్తులు, గుండె జబ్బులను దాదాపు 20 సంవత్సరాలపాటు పరిశీలించిన ప్రొఫెసర్ బులటోవ్, ఉబ్బసం నుండి బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు కృత్రిమ పద్ధతుల ద్వారా వ్యాధిని కుదుటపర్చవచ్చునని తేల్చిచెప్పారు. ఈయన ఇందుకు సంబంధించిన ప్రత్యేక విద్యుత్ పరికరాన్ని కూడా కనిపెట్టారు.

ఈ యంత్రం ముందుగనుక ఉబ్బసంవున్న రోగి ఒక 10 నిమిషాలపాటు కూర్చుంటే, పర్వత ప్రాంతాల్లో అతను 24 గంటలలో పీల్చేటంత గాలిని (సహజ రేడియో ధార్మిక శక్తుల) పీల్చగలుగుతాడని పరిశోధనలద్వారా తేలింది.

ఈ కొత్త పద్ధతిని అప్పుడే మాస్కో, రీగా, కుబిషేవ్, యాల్టా ప్రాంతాల్లో అమలు జరుపుతున్నారని కూడా టాస్ పేర్కొన్నది

* * *

అనంతపురంజిల్లా గుత్తితాలూకా ఆయుర్వేద వైద్యమండలి ద్వితీయ వార్షిక మహాసభలు గుత్తిలో డాక్టరు [illegible] నారాయణ గారి అధ్యక్షతను జరిగాయి.

లక్ష టన్నుల వాహక శక్తిగల ఓడలనునిర్మించిన విశాఖ కేంద్రం

"జలవీర" జలావతరణ సందర్భంలో మహోత్సవం

చూడ ముచ్చటగా సింగారించుకొని, మందగమనంతో మేఘాద్రిని చీల్చుకుంటూ, ప్రథమ సముద్రయానము చేయడానికి విశాఖ నౌకా నిర్మాణ కేంద్రమునుండి 22 వ ఓడ "జల వీర" సాగిపోతున్న శుభదినం 1958 వ సంవత్సరము జూలై నెల నాల్గవ రోజు. దీనితో విశాఖ నౌకా కేంద్రంలో నిర్మింపబడిన వర్తకపు ఓడలు లక్ష టన్నులకు పైగా కొనిపోగలవు.

కనుక నీ శుభసమయమున ప్రాచీన భారత సాహసిక నౌకా జీవన చారిత్రము నొక్కమారు సంస్మరించుట మన విధి. క్రీస్తుపూర్వము మూడు వేల సంవత్సరముల క్రితమునుండి సాహసికులయిన భారతీయులు దూర సముద్రములందాటి వింత భూముల కాలిడిరి. రోమ్, యీజిప్ట్‌లనుండి జావావరకు భారత నౌకలు విహరించెడివి. సంస్కృత, పాళీ భాషలలోని మన పూర్వ గ్రంథములలో నౌకా యుద్ధములను గురించికూడ వ్రాయబడియుండెను. నౌకా వర్తకము చేసి మన వర్తకులు 20 నుండి నూరు రెట్లవరకు (అసలు ధరకు) లాభముల నార్జించినట్లు యాజ్ఞవల్క్య సంహిత తెల్పుచున్నది మన ఓడలు వర్తకపు సరుకులే కాక బౌద్ధ సంస్కృతిని ప్రపంచమున వ్యాప్తినొందించినవి. వర్తకము చేసిన ద్వీపములకు వలసపోయి ఆ ప్రదేశములందు తమ సంస్కృతిని వ్యాపింపచేసినవారు మన పూర్వులు.

ఈ నౌకా వ్యాపార మంతయూ నాల్గువేల మైళ్ళ పొడవు సముద్ర తీరమువగల భారతదేశంలోని అనేక రేవుపట్టణములనుండి జరిగెడిది. టోలమీ, ప్లైనీ, హిప్పాలస్ వంటి ప్రాచీన చరిత్రకారులు తమ గ్రంథములలో ఆంధ్రలోని ఈ దిగువ రేవుస్థలములను పేర్కొనిరి.

సింధియా కంపెనీ కూడ ఆంగ్లేయుల స్వార్థపరత్వ క్రౌర్యమునకు గురియయినది. సింధియా కంపెనీ స్థాపింపబడకు పూర్వమే 1860 నుండి 1925 వరకు నమోదయిన 102 నౌకా సంస్థలు, ఆ రోజులలో రూ. 46 కోట్లు పెట్టుబడి పెట్టియును, ఆంగ్లేయుల యాగ్రహమునకు గురియై నశించినవి. అందులో ట్యూటికారన్‌కు చెందిన శ్రీ చిదంబరంపిళ్ళే, చిటగాంగ్‌నకు చెందిన కాలామియా వంటి ముస్లిము వర్తకులు, బొంబాయి బెంగాల్, కథియవార్‌లకు చెందిన వర్తకులు నిర్వహించిన వర్తకసంస్థలు పేర్కొనదగినవి. సింధియా కంపెనీకి కూడ వాటికి పట్టిన దుర్గతియే పట్టునటుల ఆంగ్లేయులు మినహాయింపు పద్ధతులను, రేట్ల పోటీలను ప్రవేశపెట్టిరి మినహాయింపు పద్ధతి వలన భారతదేశమున నుత్పత్తియగు గోగు నారవంటి పంటసరుకుల నితర దేశములకు బంపవలెనన్న ముందుగా దానిని విక్రయించునపుడే రైతులు తమ సరుకును బ్రిటిషు ఓడలలోనే రవాణా చేయుటకు సమ్మతించవలసి వచ్చెను. లేనియెడల సరుకు అమ్మకమువద్దనుండి యెన్నో ప్రతిబంధకము లేర్పడెడివి. చచ్చి చెడి అమ్మకము జరిగిన నా సరుకు రేవు చేరుటకు రైళ్ళలో నెక్కించక పోయిరి.

పిసాకినీ ముఖద్వారము	— కృష్ణరేఖా నదీముఖద్వారము లేక యీనాడు పెదగంజాం ఉన్న ప్రాంతము.
మసాల్యా	— నెల్లూరు జిల్లాలోని మున్నేరు ముఖద్వారమున నుండెడిది
కొట్టిస్	— గుంటూరు జిల్లాలోని కొత్త పట్టణము
మైసోలియా లేక మైసాలాస్	— కృష్ణానదీ ముఖద్వారము
కొంటకొస్సల	— మచిలీపట్టణ ప్రాంతమునయున్న ఘంటసాల.
కొడ్డూర	— కృష్ణాజిల్లాలోని గూడూరు
ఎలాస్ జైక్	— బెండమూర్లంక, తూర్పుగోదావరిజిల్లాలోనిది
కోరంగి అగ్రము	— కాకినాడ సమీపముననున్న కోరంగి వద్ద నుండెడిది.

ఎంతో పెద్దయెత్తున జరిగి, భారతమును బంగరు గడ్డగా మార్చిన ఈ నౌకా వాణిజ్యమునకు గాను బ్రహ్మాండమయిన నౌకా [illegible] మన దేశమున నిర్మించెడివారు రాణి రుద్రమదేవి కాలమున భారతదేశము సందర్శించిన వెనీసు వర్తకుడు మార్కోపోలో మోటుపల్లి రేవు చూచి యెంతో మెచ్చుకొనుటయే కాక, ఆనాడు ఆంధ్ర [illegible] ఓడలను గురించి అమూల్యమయిన వర్ణనలను చేసియున్నాడు అరీతిగా 19 వ శతాబ్దమువరకు నుచ్ఛస్థాయిలో నుండెడిది మన నౌకా నిర్మాణ పరిశ్రమ

19 వ శతాబ్దమునుండి మన నౌకా వాణిజ్యమును, నిర్మాణ పరిశ్రమను బ్రిటిష్ సామ్రాజ్యవాదులు కావాలని నాశనము చేసిరి.

ఇంతలో ప్రథమ ప్రపంచ సంగ్రామము మేఘములా ఆకాసము నావరించినది. బ్రిటిషువారి ఓడలు జర్మన్ సబ్‌మెరైన్లచే అసంఖ్యాకముగా ముంచబడుచున్నవి. అత్యవసర వర్తకపు సరుకుల ఎగుమతి దిగుమతులుకూడ దుష్కరమైనవి. విధిలేక కొందరు బ్రిటిషువారు భారత నౌకా నిర్మాణ పరిశ్రమను యిప్పుడు ప్రోత్సహింపదగునన్నారు. 1923 వ సంవత్సరం ఫిబ్రవరి నెలలో బ్రిటిష్ ప్రభుత్వంచే నియమింపబడిన వర్తక నౌకాదళ విచారణ సంఘమువారు భారతదేశమున నౌకా నిర్మాణము నెలకొల్పవలసిన అవసరమునుగురించి సిఫార్సు చేసిరి.

ఈ సిఫార్సులలో నేవియును కార్యరూపము ధరింపలేదు. ఇది యిట్లుండగా 1919 వ సంవత్సరమున గ్వాలియరు సంస్థానము వారు "లాయల్టీ" అను నౌకను అమ్మజూపగా, శ్రీ వాల్‌చంద్ హీరాచంద్ దానిని కొన్నారు. శ్రీనరోత్తమ మొరార్జీ శ్రీ లల్లూభాయి శ్యామలదాస్, ఖిలాచంద్ దేవీచంద్ వంటి వారు అందుకు దోహదమిచ్చారు. అదే సంవత్సరం సింధియా స్టీమ్ నేవిగేషన్ స్థాపింపబడినది.

విశాఖపట్టణము పోర్టులోని నైసర్గికభాగము యీ బృహత్కార్యమునకు అనుకూల స్థలమని నిర్ణయించి 1940 లో యీ స్థలమును శ్రీ వాల్‌చంద్ హీరాచంద్ గారు అద్దెకు తీసుకొనే [illegible] ఏర్పాట్లను గావించిరి

ప్రథమ దశ

విశాఖ పట్టణ వాతావరణము కార్మికుల ఆరోగ్యమునకు దోహదకారియనియు, సముద్రపు పోటు పాట్లు అనుకూలముగా నుండుననియు, భూమి శిలామయమగుట చేత పది, పదిహేనువేల టన్నుల ఓడలనుసైతము దించుకుపోయి ఎగుడు దిగుడు లేర్పడకుండా భరించగలదనీ, పది, పదిహేను వేల టన్నుల ఓడలయినాసరే వచ్చుటకు వీలుగా మేఘాద్రి లోతుగా నున్నదనీ, ఎంత పెద్ద వర్షములు కురిసినా నష్టము కలుగజేయునంతటి ప్రతికూల ప్రవాహములు మేఘాద్రిలో నుండవనీ, టాటానగరము నుండి (ఇకప్పుడు భిలాయినుండి కూడా రావచ్చు) ఉక్కు తెప్పించు కొనేందుకు వీలయిన రైలు మార్గములు విశాఖపట్నం మీదుగా గలవని, యిక్కడ కార్మికులు వీలయినంతమంది చౌకగా లభిస్తారని, గ్రహించి 56 యెకరముల స్థలమును 99 సంవత్సరములకు అద్దెకు తీసుకున్నారు సింధియావారు 1941 జూలై 21 వ తారీఖున సా నా పెట్టియున్న స్థానమున ప్రథమ భారత నౌకా నిర్మాణ కేంద్రమునకు శంకుస్థాపనము జరిగినది.

ఇన్ని అవాంతరాలనూ, చాలా కష్టాలనూ గడచి సింధియా షిప్‌యార్డ్ 1948 మార్చి నెల 14 వ తారీఖున "జల ఉష" జలావతరణ మహోత్సవం వైభవంగా జరుపుకొన్నది. తనపూర్వవైభవాన్ని, అభ్యున్నతిని సాధించి తేవడానికి తొలి ఓడ జలప్రవేశం చేస్తున్న దృశ్యాన్ని జనసందోహం నివ్వెరపాటుతో తిలకించింది.

ఇది భారత నౌకానిర్మాణ పరిశ్రమ పునరుద్ధరణ చరిత్రలో ప్రథమాధ్యాయం మాత్రమే.

1952 వ సంవత్సరంలో విశాఖ నౌకా నిర్మాణ కేంద్రము తన అజమాయిషీ క్రింద నడపడానికి ప్రభుత్వము తలపెట్టినది నిర్మాణ కేంద్రం పెట్టుబడిలో మూడింట రెండు వంతుల వాటాలను ప్రభుత్వమే కొన్నది. ఒకవంతు వాటాలు మాత్రము సింధియావారి పేరన నున్నవి. సింధియా షిప్‌యార్డ్ అనే పేరు మార్చి హిందూస్తాన్ షిప్‌యార్డు అని పేరు పెట్టారు.

మొదటి ఓడ 'జలఉష' నిర్మాణం 20 6-'1946 తేదీన ప్రారంభమైనది. అప్పటినుండి 1952 వరకు ఆరు సంవత్సరముల కాలములో సింధియావారు విశాఖ నౌకా నిర్మాణ కేంద్రములో సుమారు 61,78) టన్నుల ఓడలు నిర్మించారు. ఈ ఆరేళ్లలోనూ ధరాభావమువలన నైతేనేమి, నిర్మాణ వస్తువుల కొరత వలననైతేనేమి సింధియా కంపెనీ కొన్ని వందల కార్మికులకు పని చూపలేకపోయింది. వందల కొలదీ కష్టపడి పనిచేద్దామని కొన్ని కార్మికులు కంపెనీకి వచ్చి ఊరక కాలము వెళ్లబుచ్చి యింటికి పోయెడివారు. ఆ సంక్షోభ కాలమున జరిగిన ఉత్పత్తి అది

ప్రభుత్వాధ్వర్యం

ఈ పరిశ్రమ ప్రభుత్వ పరమయి నేటికి ఆరు సంవత్సరము లయింది. ఈ ఆరేళ్ళలోనూ సుమారు 4),000 టన్నుల నౌకల నిర్మాణము జరిగింది. అనగా నేటికి పూర్తికావచ్చిన లక్ష టన్నులలోను యించుమించు 40% మాత్రమే యీ కాలమున కట్టగలిగిరి. ఆరేండ్లలో ఆర్థికాది దుస్థితులకు లోనయిన సింధియావారు 60,000 టన్నులకు పైగా కట్టగల్గినపుడు ప్రభుత్వాధ్వర్యమున ఆర్థికదుస్థితిలేక, నిర్మాణానికి కావలసిన వస్తువుల సేకరణ మరింత సులభముగా నున్నపుడు 40,000 టన్నులు మాత్రమే నిర్మించిరేమి? అన్న ప్రశ్న ఉదయించక మానదు పూర్వమిక్కడ జలకృష్ణ యను సింధియా నౌకను బోలిన అవిరితో నడుపబడే 8,000 టన్నుల ఓడలను కట్టుచుండిరి ఒకేరకము ఓడలను కట్టుటకు కార్మికులు అలవాటుపడియుండుటచే త్వరిత్వరగా ఆ నమూనా ఓడలను కట్టుచుండిరి కాని 1-8-1953 తేదీన సరికొత్త డీసెల్ ఓడల నిర్మాణము ప్రారంభమయినది. ఈ నమూనా ఓడలు కట్టుటకిదే ప్రారంభము కనుక కొంత అలస్యము తప్పనిసరిగా అయినది అని చెప్పవచ్చును కాని మరింత విమర్శనాపూర్వకముగా పరిశీలించినచో యిది సంతృప్తికరమగు కారణముగా కనపించదు.

ఒక నమూనాకు చెందిన రెండవ 8000 టన్నుల ఓడ కట్టుటకు సింధియావారి కాలమున సెలవులూ, శనివారాలూ అన్నీ కలుపుకొని 31 నెలల 11 రోజులు పట్టినది. అదే నమూనాకు చెందిన ఆరవ 8000టన్నుల ఓడ కట్టుటకు 14 నెలల 3 రోజులు పట్టినది. అదేకోవకు చెందిన యేడవ ఓడ కట్టుటకు 9 నెలలు మాత్రమే పట్టినది. అటువంటిది, ప్రభుత్వాధ్వర్యమున డీసెల్ యింజన్లతో నడిచే వేరొక నమూనాకు చెందిన మొదటి 7000 టన్నుల ఓడ "జలవిహార్" పూర్తి నిర్మాణమునకు 22 నెలల 13 రోజుల వ్యవధి పట్టగా, అచ్చువేసినట్లు దానికే ముమ్మూర్తులా బోలిన ఆరవ 7000 టన్నుల ఓడ "జలవిక్రమ్" పూర్తిగా నిర్మింపబడుటకు 23 నెలల 6 రోజులు పట్టినది.

అప్పటికన్న నిప్పుడు యెన్నో రెట్లనుండి పట్టభద్రులు, డిప్లొమాగలవారు నగు యింజనీర్లు చాలమంది పనిచేయుచున్నారు. కార్మికులసంఖ్య కూడ బాగుగ నేయున్నది. పూర్వము బ్రిటనులో శిక్షణపొందిన యింజనీర్లు కొంతమందే పనిచేయుచుండగా, యిప్పుడు వారికి ఫ్రాన్సులో సాంకేతిక శిక్షణ పొందిన ఇంజనీర్లు తోడైరి. మొత్తం మీద అధిక వేతనములు తీసుకొనే పర్యవేక్షక సిబ్బంది సంఖ్య పెరిగినది. తదనుగుణ్యంగా ఉత్పత్తిలో పెరుగుదల కాని, కనీసం ఉత్పత్తిపై ఆ పెరుగుదలయొక్క ప్రభావము కాని పడినట్లు కనబడదు. సాంకేతికసహాయమునకై ఏ.సి.ఎల్. అనే ఫ్రెంచి నౌకా నిర్మాణ సంస్థతో చేసుకున్న ఒడంబడికలోని లోపములవల్ల వారు పంపిన మొదటి నిపుణులట్టు మూలంగా ఎంతో కాలము, ధనము దుర్వినియోగమయినప్పటికీ భారతప్రభుత్వం యేమియు చేయలేకపోయినది. తరువాత వచ్చిన ఫ్రెంచినిపుణులకు సామర్థ్యమున్ననూ మన ఇంజనీర్లకూ వారికీ మధ్య సహాయసహకారములు లోపించినందువల్ల చాలపని కుంటుపడింది

నిర్మాణంలో లోపాలు

ఫలితంగా ఇక్కడ నిర్మింపబడిన మొదటి ప్రయాణీకుల ఓడ "స్టేట్ ఆఫ్ అండమాన్" నీటిలో తేలే స్థిరత్వము కోల్పోయినది, (పూర్తిగా కాదు) దీనికి స్థిరత్వము కల్గించుటకు అది మోయగల 5888 టన్నులలోనూ రెండువేల టన్నులను కోల్పోవలసి వచ్చెను.

ఒకప్పుడు నిర్జనభూమిగా నుండిన సోనా మెట్ట ప్రాంతమున శ్యామగిరి (డాల్ఫిన్‌నోస్) క్రింద నిప్పుడు వేలకొలదీ కార్మికులుపనిచేస్తున్నారు ఇప్పటికి రు. 5,02,90,000 పెట్టుబడి పెట్టబడినది 72 యెకరాల స్థలములో 5 బెర్తులలో (ఓడకట్టేచోట్లు) ఓడలు కట్టబడుతున్నవి. ఇప్పటికి 20 కోట్ల 44 లక్షల రూపాయల ఖరీదు చేసే 22 ఓడలు తయారయినవి. ఇంకా 14 ఓడలు కట్టడానికి ఆర్డర్లు ఉన్నవి. రు. 260 లక్షల ఖరీదు చేయగల నౌకా నిర్మాణ కేంద్రాభివృద్ధి పథకము ఆచరణలోకి రాబోతున్నది. నౌకా నిర్మాణ కేంద్రంలో పనిచేస్తున్న ఆఫీసర్లకూ కార్మికులకూ మొత్తం కోటి రూపాయలు ఖరీదుచేసే 1650 యిళ్లు గల కాలనీ కట్టబడింది. ఇంకా 3850 సిబ్బందికి ఉద్యోగులకు యిళ్లు కట్టవలసి వున్నది.

—రేవతి

రూపాయి విలువ తగ్గించే ప్రసక్తి లేనే లేదు

కలకత్తా, జూలై 2

రూపాయి విలువను తగ్గించాలంటూ కొందరు ఆర్థిక వేత్తలు చెబుతున్నారనీ, భారతదేశం అవిధంగా ఎన్నటికీ చేయబోదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ బెంగాల్ జాతీయ వాణిజ్య మండలి సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. సామాన్య జనులు కాక ఆర్థిక వేత్తలు యీ విధంగా అనడం విపత్కరమనీ, ఈ దేశ పరిస్థితులు తెలిసిన ఎవరైనా ఇటువంటి ప్రచారాలను నమ్మజాలరని ఆయన అన్నారు.

వాణిజ్యమండలి అధ్యక్షుడు ద్వితీయ ప్రణాళిక అంచనాలు చాలా అధికంగా ఉన్నాయనిచేసినవిమర్శకు శ్రీ మొరార్జీదేశాయి సమాధానం చెబుతూ దేశం అచిరకాలంలో అభివృద్ధి కావాలంటే, దారిద్ర్యాన్ని నిర్మూలించాలంటే, తప్పక ప్రణాళిక అమలు జరగాలన్నారు. నత్తగుల్ల నడకవలె సాగితే మన లక్ష్యాలను చేరుకోలేమనీ అన్నారు. నూటికి 90 మంది పేదప్రజలు ఎన్నాళ్ళో వేచివుండలేరనీ, అందుచేత వారి అభివృద్ధిపట్ల ప్రణాళిక అంచనాలను చూడాలని అన్నారు.

మనకు దేశీయ, విదేశీయ వనరుల విషయంలో చాలా యిబ్బందు లున్నాయని అన్నారు. ఈ యిబ్బందులను అధిగమించాలని, వాణిజ్య వర్గాలు కోరే కోర్కెలన్నింటిని తీర్చాలంటే ఆవైఖరి అభివృద్ధిప్రణాళికకు నిరోధకంగా పరిణమిస్తుందని అన్నారు.

మనదేశంలో యంత్రాలను తయారు చేసుకోలేక పోతున్నామనీ, ఎల్లకాలమూ ఇతరదేశాలమీదఆధారపడి కూర్చోవడం మంచిది కాదనీ అన్నారు.

విదేశాలనుండి మనం ఎగుమతులు చేసుకోవాలంటే ఎగుమతులు ధారాళంగా చేయాలనీ, ఈ సందర్భంలో కూడా వాణిజ్యవర్గాలు ప్రభుత్వాన్నే నిందించడం ఆశ్చర్యకరమనీ అన్నారు. "ఎగుమతులకు అవకాశం యిచ్చిన వెంటనే చట్టా వ్యాపారం బయలుదేరడం, దానితో ధరలు పెరగడం సంభవించుతోంది. ఇది ఎగుమతులకు దోహదం చేస్తుందా "అని అన్నారు

ఎక్కువ లాభాలు గడించడం ద్వారా కాక సాధ్యమైనంత ఎక్కువ దేశానికి యివ్వడం వాణిజ్య వర్గాల బాధ్యత అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పనివారల సంఘ
ప్రతినిధుల సదస్సు
●
జూలై 6వ తేదీన
విజయవాడ హనుమంతరాయ గ్రంథాలయంలో
కార్యక్రమం
6—7. '58 ఉ॥ 9 గం. నుంచి 12 గం. వరకు — రిపోర్టులు
3 గం. నుంచి 7 గం. వరకు — తీర్మానాలు
ఎక్కువమంది హాజరై, సభను జయప్రదం జేయండి.
ఇట్లు,
కె. యల్. నరసింహం, యం. ఏ.,
ఆంధ్రరాష్ట్ర ఎలక్ట్రిసిటీ పనివారల సంఘం.

జెనీవా సమావేశం

(1వ పేజీ తరువాయి)

బ్రిటిష్ నిపుణుల ప్రతినిధి వర్గంలోని సర్ జాన్ కాక్రాఫ్ట్ నేటిరాత్రి తిరిగి లండన్‌కు ప్రయాణమై వెళ్లారు. అయితే ఈయన వచ్చేవారంగాని తిరిగి జెనీవాకు చేరుకోరని భావించబడుతూంది.

సమావేశంలో ఎజెండాను గూర్చి ఏమైనా చర్చించారా అని విలేఖరులు కెనడా ప్రతినిధి డాక్టర్ ఓమండ్ సోలాంటోను ప్రశ్నించగా 'ఆ సమస్యకు యిప్పుడిప్పుడే వస్తున్నామని, ఆ విషయమై మా మా నిర్ణయాల్ని రూపొందించుకుంటున్నా'మని ఆయన చెప్పారు.

ఇంతవరకూ సమావేశ చర్చలను గూర్చి ఏ ఒక్క శాస్త్రవేత్తకూడ మామూలు విషయాల్ని కూడ బయటపెట్టలేదని తెలుస్తూంది.

మొదటి రెండు సమావేశాల్లో చర్చించిన కార్యక్రమాన్ని గూర్చి పరిశీలించే నిమిత్తం నిపుణులకు కొంత వ్యవధినివ్వడం మినహా, సమావేశం శుక్రవారం వరకు వాయిదా పడ్డానికి మరో ప్రత్యేక కారణమేమీ లేదని సమావేశ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

రెండవనాటి సమావేశం

ఈరోజు జరిగిన జనాంతిక సమావేశానికి సోవియట్ "స్పుత్నిక్" శాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ ఎ. వి. ఫైడొరోవ్ అధ్యక్షత వహించారు.

కమ్యూనిస్టు శాస్త్రజ్ఞులతో ఇంతవరకూ తాము జరిపిన సంభాషణలను గూర్చి పశ్చిమదేశాల ప్రతినిధివర్గం రేపు ప్రత్యేక సమావేశం జరుపనున్నదని యిక్కడ అధికారవర్గాలు ప్రకటించాయి. అంతకు ముందు, వివిధ రకాల అణ్వస్త్ర పరీక్షల్ని పసికట్టేందుకు ఎటువంటి పరికరాలు అవసరమవుతాయి అన్న విషయమై పశ్చిమదేశాల నిపుణులు దాదాపు 75 నిమిషాలపాటు చర్చలు జరిపారు.

కనీసం రెండు రోజులవరకూ నిపుణుల సమావేశం క్లిష్టమైన సాంకేతిక సమస్యల్ని గూర్చి చర్చించబోవడం లేదని పశ్చిమదేశాల అధికారవర్గాలవారు అంటున్నారు.

రష్యాలో ఈఏడాది లక్షమంది నిపుణుల తయారీ

మాస్కో, జూలై 2

ఈ ఏడాది రష్యాలోని ఉన్నత విద్యాసంస్థలనుండి విద్యాభ్యాసం పూర్తయి డిగ్రీ పుచ్చుకొనే ప్రత్యేక నిపుణులసంఖ్య ఒక లక్షమంది అని సోవియట్ యూనియన్ ఉన్నత విద్యా మంత్రిత్వశాఖ సభ్యుడు క. జి. నోజ్‌కోవ్ యిటీవల ప్రకటించారు.

ఈ సంఖ్య గత సంవత్సరం కంటే అధికమని ఆ ప్రకటనలో వుంది. ఈలక్షమందిలోను 17వేలమంది యంత్రనిపుణులు, తదితర పరికరాలను తయారుచేసే నిపుణులూ వున్నారు. 8 వేలమంది నిర్మాణానికి సంబంధించిన ఇంజనీర్లు, అలాగే విద్యుచ్ఛక్తి శాఖకు సంబంధించిన నిపుణులు 5 వేలమందికి పైగా డిగ్రీలు తీసుకోబోతున్నారు. 3,200 మంది లోహనిపుణులు, అనేకమంది రసాయనిక శాస్త్రనిపుణులు; 5 వేలకు పైగా భూగర్భ శాస్త్రనిపుణులు, అలాగే అనేకమంది ఆర్థిక శాస్త్రవేత్తలు, తత్వశాస్త్ర, శిల్పశాస్త్ర నిపుణులు మొదలైనవారు ఈఏడాది కార్యరంగంలోకి రాబోతున్నారు.

వీరిలో అత్యధిక సంఖ్యాకులు రష్యాలోని పెద్ద విశ్వవిద్యాలయాల నుండి తయారైనవారే

వీరంతా ఈ సంవత్సరం జూలై, ఆగస్టు నెలల్లో పనిలోకి ప్రవేశిస్తారు. (టాస్)

క్రుశ్చేవ్ లేఖ

(1 వ పేజీ తరువాయి)

చెప్పేదేమీలేదు" అని ఆయన అన్నారు.

మరోవిషయాన్ని గూర్చి మాట్లాడుతూ స్మిర్నోవ్ యిలా అన్నారు: తూర్పు జర్మనీలో యింకా వుంచబడ్డ తొమ్మిదిమంది అమెరికన్ పౌరులనుగూర్చి సోవియట్ యూనియన్ అమెరికా విదేశాంగశాఖకు ఒక కొత్త లేఖను పంపింది. ఆ లేఖలోని వివరాలేమిటో ఆయన తెలుప నిరాకరించారు. అమెరికన్ పౌరులను విడుదలచేసే విషయమై తూర్పు జర్మనీకి, తమకూమధ్య మధ్యవర్తిత్వాన్ని నెరపవల్సిందిగా అమెరికా సోవియట్‌ను కోరిందని, ఆ కోర్కెకు సమాధానంగానే సోవియట్ ఈ లేఖను వ్రాసిందని స్మిర్నోవ్ తెలిపారు.

తూర్పు జర్మనీతో అమెరికాకు దౌత్యసంబంధాలు లేవన్న విషయం పాఠకులకు తెలిసినదే.

భారతీయ గ్రామీణ మహిళా మహాసభ

జూలై 13, 14 తేదీలలో

హైద్రాబాద్ జూలై 2

భారతీయ గ్రామీణ మహిళా సంఘం ప్రథమ మహాసభ జూలై 13, 14 తేదీలలో విజయవాడలో రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ గారి సతీమణి శ్రీమతి రాజవంశీదేవి అధ్యక్షతను జరుగుతుందని యిక్కడ ప్రకటించారు.

ఆంధ్ర గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ గారి భార్య శ్రీమతి లలితా సచార్ ఈ మహాసభను ప్రారంభిస్తారు.

శ్రీమతి లక్ష్మీమీనన్, వైలెట్ ఆల్వా, దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మున్నగు ప్రముఖ మహిళా ఉద్యమ నాయకురాండ్రు ఈ మహాసభలో పాల్గొంటారు.

గ్రామీణ ప్రాంతాలలోని వనితాలోకంలో చైతన్యం కల్గించి, గ్రామీణ మహిళలను సంఘటితపరచాలన్న లక్ష్యంతో ఈసంఘం స్థాపించబడింది.

దాల్మియా కుంభకోణం

ఢిల్లీలో విచారణ

న్యూఢిల్లీ, జూలై 2

భారతఇన్సూరెన్సుకంపెనీకాతాలోని రు. 2 కోట్ల 20 లక్షల ధనాన్ని దుర్వినియోగపరచానని శ్రీ సేట్ రామకృష్ణ దాల్మియా తనంతతాను, ఎట్టి వత్తిడిగాని, నిర్బంధంగాని లేకుండా అంగీకరించినట్టు ప్రభుత్వాధికార పరిశీలకుడు శ్రీ కె. అన్నాధనం నేడు ప్రత్యేక న్యాయమూర్తి విచారణలో ఇక్కడ తెలియజేశారు.

శ్రీ అన్నా - అన్నాధనం ఛార్టర్డు ఎకౌంటెంట్లు 1955 లో భారత ఇన్సూరెన్సు కంపెనీ వ్యవహారాల పరిశీలనకు అధికార పరిశీలకులుగా నియమించారు

1956 సెప్టెంబరులో శ్రీ దాల్మియాను భారత ఇన్సూరెన్సు కంపెనీ కాతాలోని సెక్యూరిటీలు ఏమైనాయని ఆకస్మికంగా వెళ్ళి అడిగాము. అందుకు సమాధానంగా ఆయన తానెంతో ధార్మికుడననీ రెండుకోట్లు పెట్టి గుడి కట్టించబోతున్నాననీ అన్నారు. మేము సెక్యూరిటీలగురించి మాటిగా అడిగేసరికి రెండుగంటలు వ్యవధి కావాలని శ్రీ దాల్మియా కోరారు. కాని మేము నిరాకరించేసరికి కనీసం అరగంట వ్యవధినైనా యివ్వవలసిందని కోరారు. ఆయన బైటకువెళ్ళి మళ్లీ 10నిముషాల్లో తిరిగివచ్చి తాను ప్రకటన చేయదలచానని అన్నారు. అప్పుడే ఆయన రు.2 కోట్ల20 లక్షలు దుర్వినియోగమైనట్లు తెలిపారు".

శిక్షణ యివ్వబడును

మా శిక్షణాలయంలో పోస్ట్ అండ్ రైల్వే టెలిగ్రాఫిస్టులుగానూ, సిగ్నలర్సుగానూ, వైర్లెస్ ఆపరేటర్లుగనూ మరియు అసిస్టెంటు స్టేషన్ మాస్టర్లుగనూ పనిచేయుటకు శిక్షణ యివ్వబడును.

S. S. L. C. లేక H. S, C. పాస్ లేక ఫెయిల్ అయిన స్త్రీ,పురుషులర్హులగుదురు. వివరములకు 16 న. పై పంపవలయును.

ప్రిన్సిపాల్, లీలా టెలిగ్రాఫ్ అండ్
వైర్లెస్ టెక్నికల్ కాలేజి,
అరకాలవీధి, ఖమ్మంమెట్టు C. Rly.

నోటీసు

పబ్లిక్‌వర్క్సుడిపార్టుమెంటు ఆంధ్ర ప్రదేశ్

1. ఈ దిగువ ఉదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు శ్రీ నాగార్జునసాగర్ సూపరింటెండింగు ఇంజనీరుగారిచే ది22-7-58 సాయంత్రం 4 గం. వరకు విజయపురి నార్త హిల్‌కాలనీలో (నల్లగొండ జిల్లా) వారి ఆఫీసునందు తీసుకొనబడును.

2. టెండరు షెడ్యూల్సు ఖరీదు సేల్సు టాక్సుతో సహా రు 8.16 (ఎనిమిదిరూపాయల పదహారు నయాపైసలు.)

3. టెండరు ఫారములకుగాను దరఖాస్తు ది 8-7-58 లోపుగా పంపవలయును.

4. టెండరుఫారములు ది 10-7-58 తరువాత అమ్మబడును.

5. కంట్రాక్టు ఫారము L. S.

6. టెండరు ఫారముల ఖరీదు శ్రీ పే అండ్ అకౌంట్సు ఆఫీసరు నెం. 8 విజయపురి నార్త వారిచేత చెల్లించి ఆ డ్రాఫ్ట్ టెండరు ఫారముల అప్లికేషనులతో కూడా పంపవలయును.

1. పని పేరు: నాగార్జునసాగర్ కుడికాలవ 9/0 నుండి 10/0 రీచిలో 9/7 నుంచి 9/7+330 వరకు త్రవ్వుట.

ఎర్నెస్టు మనీ డిపాజిట్టు: రు. 8600/-

సెక్యూరిటీ డిపాజిట్టు: రు 8600/-

కాలపరిమితి : 4 మాసాలు.

(సం) యం. ఎ. రహిమాన్,
సూపరింటెండింగు ఇంజనీరు.

బజారు ధరలు

విజయవాడ, జూలై 3

[మధ్యాహ్నం గం॥ 1 వరకు]

బంగారం ధరలు				
మేలిమి దాళ్లు		రు 107	8	0
[illegible]		106	8	0
సవరను		78	0	0
వెండి 100 తులములు		181	0	0
1 తులము		1	14	0
ధాన్యం ధరలు				
24 నెంబరు (కొత్తవి)		రు 28	0	0
సంకరబన్నాలు		26	0	0
12 నెంబరు		25	8	0
అక్కుళ్లు		25	4	0
మసూరి		24	8	0
కొలామణి		24	8	0
బియ్యం ధరలు				
24 నెంబరు (కొత్తవి)		రు. 68	8	0
సంకరబన్నాలు		61	0	0
12 నెంబరు		59	0	0
అక్కుళ్లు		57	0	0
మసూరి		56	8	0
కొలామణి		56	8	0
అపరాల ధరలు				
మినుములు 240 శే॥	50/-	52	0	0
కందులు	46 0 0	47	0	0
పల్లెపెసలు (మాగాణి)		71	8	0
పచ్చపెసలు 280 శే॥		71	8	0
పచ్చపెసలు (మెట్టవి)		లేవు		
శనగలు (దేశవాళి)	43/-	45	0	0
,, (పంజాబు)		37	8	0
ధనియాలు (26కుంచాలు)		24	0	0
ఉలవలు		43	8	0
ఆముదాలు		45	0	0
పంచదార (ఉయ్యూరు)		104	8	0
కొబ్బరినూనె డబ్బా		88	8	0
వెల్లుల్లి	మణుగు 8-4-0	9	4	0
బెల్లం	,, 8-4-0	6	0	0
మిర్చి	,, 14-0-0	20	0	0
నీరుల్లి		2	6	0
చింతపండు	,, 3-12-0	5	6	0
నువ్వులనూనె	,,	88	0	0
వేరుశనగపప్పు 177 శే॥				
జగ్గయ్యపేట		67	0	0
కోదాడ		68	0	0
నూనె మణుగు		16	14	0
,, శే 160 తులాలు		20	8	0
కొబ్బరికాయలు 1000		178	0	0
[illegible] 100		98	0	0
[illegible] ఫార్వర్డ్ జూలై		91	4	0

కడెం ప్రాజెక్టులో దుబారా ఖర్చు

అంచనాల సంఘం బయటపెట్టిన సంగతులు

['విశాలాంధ్ర' విలేఖరి]

హైదరాబాదు, జూలై 1

కడెమ్ ప్రాజెక్టుకింద సాగుకు లాయికయిన భూమి 65 వేల యకరాలు ఉన్నప్పటికీ, 7030 యకరాలకు మాత్రమే నీరు అందజేశారనీ, అందులోనూ 4163 యకరాల్లో మాత్రమే ఆ నీటిని ఉపయోగించుకున్నారనీ ఆంధ్ర శాసన సభ అంచనాల సంఘంవారు తమ అయిదవ నివేదికలో బయటపెట్టారు. అయితే 65 వేల యకరాల కోసమూ మంజూరుచేసిన సొమ్ము మాత్రం ఇంచుమించు అంతా ఖర్చయిందని తెలిపారు.

ఇందుకు మంజూరుచేసిన మొత్తం సొమ్ము సుమారు మూడున్నర కోట్లు అని ఈ నివేదికలో తెలిపారు.

ప్రాజెక్టునిర్మాణంవల్ల లభ్యమయ్యే జలసంపద సాధ్యమయినంత ఎక్కువగా వినియోగమయేందుకు అనువుగా నీటిపారుదల సౌకర్యాలను ఇతర నిర్మాణాలనూ ముందుగానే కొనసాగించడంలేదనీ, అందువల్ల ఈ నీరు అంతా వినియోగంలోకి రాకుండా పోతున్నదనీ కేంద్రంలోనూ, రాష్ట్రాల్లో విమర్శలు జరుగుతున్నాయి. అంచనాల సంఘంవారు కడెమ్ ప్రాజెక్టు విషయంలో ఇప్పుడు బయటపెట్టిన విషయం ఇందుకు మరొక నిదర్శనం.

ఆదిలాబాద్ జిల్లాలోని ఈ కడెమ్ ప్రాజెక్టు నిర్మాణాన్ని 1949 లో ప్రారంభించారు. మొదటి పంచవర్ష ప్రణాళికా కాలం ముగిసే నాటికే దీనినికూడా పూర్తిచేయాలని అప్పటి నిర్ణయం. కాని తొమ్మిదేళ్లు గడిచిపోయాయి. 1960 నాటికిగాని పని పూర్తికాదంటున్నారు ఇంజనీర్లు ఇప్పుడు.

ఈ ప్రాజెక్టుక్రింద ఇంతవరకు పదహారుపంటకాలవలు నిర్మించారు. అయితే నాలుగింటికి మాత్రమే నీరు వదలుతున్నారు. లక్షలు ఖర్చుపెట్టి నిర్మిస్తున్న ఈ కాలువలకింద సాగయేది కొద్దిపాటి యకరాలు మాత్రమే నని అంచనాల సంఘంవారు తెలిపారు.

ఇలా ఆలస్యం జరగడానికి డిపార్టుమెంటువారు ఇచ్చిన సంజాయిషీలేవీ సమంజసంగా లేవనికూడా అంచనాల సంఘంవారు పేర్కొన్నారు.

తాడిపత్రి తాలూకాలో శ్రీ నాగిరెడ్డి పర్యటన

తాడిపత్రి, జూన్ 28

ఈ నెల 22 నుండి 26 వరకు పార్లమెంటు సభ్యుడూ, కమ్యూనిస్టు పార్టీ నాయకుడూ అయిన శ్రీ తరిమెల నాగిరెడ్డి యాడికి, తాడిపత్రి, ఎల్లనూరు, పుట్లూరు - ఈ నాల్గు చోట్ల పెద్ద బహిరంగ సభలలో ప్రస్తుత రాజకీయాలను గురించి ప్రసంగించారు. ఈ నాల్గు సభలకు మొత్తం 11 వేల మంది ప్రజలు హాజరయ్యారు.

పెట్టుబడిదారీ ప్రపంచంలో వ్యాపించిన ఆర్థిక సంక్షోభానికి మూలకారణాలు, భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా ఈ సంక్షోభంలో మన దేశంకూడా తగుల్కొనే ప్రమాదం రోజురోజుకూ ఎక్కువవుతున్న విషయం, కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమలకు చేస్తున్న అపచారం, రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన భూమికి సంస్కరణలు మొదలగు విషయాలపై శ్రీ నాగిరెడ్డిగారు విపులంగా ఉపన్యసించారు.

ఈ నాల్గు ప్రాంతాలలో పార్టీ సర్వసభ్య సమావేశాలుకూడ జరిగాయి. 40 గ్రామాలనుండి 150 మంది ఈ సమావేశాలకు వచ్చారు. శ్రీ నాగిరెడ్డిగారు అమృతసర్ కాంగ్రెస్ ఆమోదించిన రాజకీయ తీర్మానాన్ని వివరించారు.

బక్రీద్ సందర్భంలో 'విశాలాంధ్ర'కు విరాళం

పెదకాకాని, జూలై 2

పెదకాకాని సీమలతా మిల్లు కార్మికుడు శ్రీ షేక్ మహబూబ్ బక్రీద్ పండగ సందర్భంలో "విశాలాంధ్ర" పత్రికకు అయిదు రూపాయలు విరాళ మిచ్చారు.

బ్లాక్ పంచాయితీ సమితుల స్థాపనలో రాజకీయ వివక్షత

శాసనసభలో ప్రశ్నలు

హైదరాబాదు, జూలై 2

బ్లాకుపంచాయితీ సమితుల నిర్మాణంలో రాజకీయ వివక్షతను ప్రభుత్వం ప్రదర్శించుతున్నదన్న ఆరోపణలలో ఏ మాత్రం సత్యం లేదని ఒక ప్రశ్నకు సమాధానంగా నేడు ఆంధ్ర శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

సమితిలో ముగ్గురు కమ్యూనిస్టులను మొదట నియమించి ఆ తరువాత రెండో సమావేశానికే వారిని కలెక్టరు పిలవని విషయం నిజంకాదా అని కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి ఆరుట్ల కమలాదేవిగారు ముఖ్యమంత్రిని ప్రశ్నించారు.

పైనుండివచ్చిన ఆదేశాల ననుసరించే తనలా వ్యవహరించవలసి వచ్చిందని కలెక్టరు బయటపెట్టిన విషయాన్నికూడా ఆమె అడిగారు.

ఇందుకు ముఖ్యమంత్రిగాని, ఆర్థికమంత్రిగాని సూటిగా సమాధానం చెప్పలేకపోయారు. అదంతా వివరాలకు సంబంధించిన విషయమంటూ తప్పుకొన్నారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణాలోని చాల ప్రాంతాల్లో ఎన్నికైన పంచాయితీలు లేనందున దురదృష్టవశాత్తూ తాము అనేకమంది సభ్యులను బ్లాక్ పంచాయితీ సమితులకు నామినేట్ చేయవలసివస్తున్నదన్నారు. ఇదంతా తాత్కాలిక వ్యవహారమేననీ, త్వరలోనే అక్కడకూడా ఎన్నికలను జరుపబోతున్నామనీ ఆయన చెప్పారు.

శ్రీ సుందరయ్య: ఒకే పార్టీకి చెందినవారిని మాత్రమే నామినేట్ చేస్తున్న విషయం నిజమేనా?

ముఖ్యమంత్రి ఆ ప్రశ్నకు సరిగా సమాధానం చెప్పకుండా, "అందుకే మేము ఎన్నికలు జరపాలని ఆదుర్దాపడుతున్నాం" అన్నారు.

శ్రీ సుందరయ్య: నామినేటెడ్ సభ్యులతోనింపి సమితులను స్థాపించకపోతే కొంప మునిగిపోయే దేముంది?

ముఖ్యమంత్రి: గ్రామానికి ఎవరు ప్రాతినిధ్యం వహిస్తారని కలెక్టర్లను కోరారో వారిని వేశారు. తప్పేమీ చేయలేదు. కాబట్టి దిద్దుకోనే సమస్య కూడా లేదు.

లోక్‌సభ సమావేశం ఆగస్టు 11 న ప్రారంభం

న్యూఢిల్లీ, జూలై 2

లోక్‌సభ అయిదవ సమావేశం ఆగస్టు 11 వ తేదీన ప్రారంభమై సెప్టెంబరు 27 వ తేదీవరకూ జరగాలని తాత్కాలికంగా నిర్ణయించబడింది.

వారానికి అయిదు రోజులు మాత్రమే సమావేశాలు వుంటాయి. సెలవులవలన నష్టమైన రోజులను శనివారాల్లో సమావేశమై భర్తీ చేస్తారు.

పాక్ ఆర్డినెన్సు

కరాచీ, జూలై 1

సభలలో గల్లంతును నేరంగా పరిగణిస్తూ పాకిస్తాన్ అధ్యక్షుడు ఇస్కందర్ మీర్జా నేడు ఒక ఆర్డినెన్సు జారీచేశారు. ఈ ఆర్డినెన్సు ప్రకారం సభలలో గల్లంతు చేసినట్టు రుజువైనవారికి 2 సంవత్సరాలు కఠిన శిక్ష విధించవచ్చు.

ఉదయగిరి కమ్యూనిస్టు కమిటీ సమావేశం

ఉదయగిరి, జూలై 1

నెల్లూరుజిల్లా ఉదయగిరిలో తాలూకా కమ్యూనిస్టుకమిటీ విస్తృత సమావేశం జూన్ 28, 29 తేదీలలో జరిగింది. శ్రీ సయ్యద్ ఖాదరువల్లి గారు అధ్యక్షత వహించారు. సమావేశంలో ఈ క్రింది తీర్మానాలు చేశారు.

ఉదయగిరి వుడ్ వర్కర్సు కో-ఆపరేటివ్ ప్రొడక్షన్ అండ్ సేల్సు సొసైటీకి ఉదయగిరి తాలూకా ప్రభుత్వ అడవులలో దొరకు పాల బరిగ కర్రను సీనరేజ్ రేటు ప్రకారం సప్లయిచేయాలని చాలా కాలంగా ఉదయగిరి వుడ్‌వర్కర్సు సొసైటీ కోరుతున్నా, ఉదయగిరి ఫారెస్టు రేంజిఆఫీసరు 2000 అడుగుల కలప దొరకుతుందని రిపోర్టుచేసినా జిల్లా ఫారెస్టు ఆఫీసరుగారు సొసైటీ కోర్కెనుగాని, రేంజి ఆఫీసరువారి రిపోర్టునుగాని, ఖాతరు చేయకుండా సొసైటీకి సప్లయి చేయదగినంత కర్ర అడవులలో దొరకలేదని తెలియజేయడం అత్యంత శోచనీయం. కాన యిప్పటికైనా సొసైటీ అభివృద్ధిని, చేతివృత్తుల అభ్యుదయాన్ని దృష్టిలో వుంచుకొని ప్రభుత్వంవారు పాలబరిగ కర్రను ఉదయగిరి వుడ్ వర్కర్స్ ప్రొడక్షన్ అండ్ సేల్సు సొసైటీకి అతిత్వరగా సప్లయి చేయాలని కోరారు.

ఉదయగిరి తాలూకాలో బొడ్డబండవాగునుండి ఉదయగిరి చెరువుకు సప్లయిఛానల్ త్రవ్వే పనిని మంజూరు చేసి యిప్పటికి షుమారు 3 నెలలు కావస్తున్నా, కంట్రాక్టరు డాము నిర్మాణానికి అవసరమైన సామగ్రి అంతా సమకూర్చి పెట్టుకొన్నా, ఇంజనీర్ల జాప్యంవల్ల యింతవరకు డాము నిర్మాణం ప్రారంభించడానికి అవకాశం లేకపోతున్నది. అందువల్ల కాలువ పని గడువు లోపల పూర్తికావడం కష్టం కాబట్టి ప్రభుత్వంవారు వెంటనే తగు చర్యలు తీసుకొని పని త్వరగా పూర్తి చేయడానికి కృషి చేయాలని కోరారు.

సింగరేణి బొగ్గుగని కార్మిక సంఘ నూతన కార్యవర్గం

అధ్యక్షుడుగా తిరిగి శ్రీ విఠలరావు ఎన్నిక

కొత్తగూడెం, జూలై 1

సింగరేణి కాలరీస్ వర్కర్సు యూనియన్ అధ్యక్షులుగా పార్లమెంటులో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ టి. బి. విఠలరావుగారు తిరిగి ఎన్నికైనారు.

నూతన కార్యనిర్వాహక వర్గానికి ఎన్నికైన తక్కినవారి పేర్లు ఇవి :

ఉపాధ్యక్షులు: శ్రీ జి. బాబయ్య, శ్రీ పి. సత్యనారాయణ; ప్రధాన కార్యదర్శి: శ్రీ యం. కొమరయ్య; సహాయకార్యదర్శులు: శ్రీ వి. రాజేశ్వరరావు, శ్రీ ఐ. సూర్యారావు; ఆర్గనైజింగ్ కార్యదర్శులు: శ్రీ నూతి నర్సయ్య, శ్రీ సయ్యద్ మొహిద్దీన్; కోశాధికారి: శ్రీ కె. వెంకటరావు.

కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు జి. వెంకటరాజు, జార్జి విక్టర్, కొంకటి హన్మంతు, కుపాకి వెంకటయ్య, సయ్యద్ అన్వార్, గాండ్ల భీమయ్య, రాధారపు యెల్లయ్య, మోసం నర్సయ్య, షేక్ మహబూబ్, చెనిగరపు రాజయ్య, పుప్పారపు వెంకయ్య, యం. వెంకటేశ్వర్లు, డి. మీనయ్య.

ఈ సందర్భంలో మొన్న ఇక్కడ కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆఫీసు ఆవరణలో సభ జరిగింది.

యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ జి. బాబయ్యగారు ఎర్రజెండాను ఎగురవేశారు. ఆయన తన ప్రసంగంలో ఇలా అన్నారు :

"నాలుగు సంవత్సరాల తర్వాత మనం ఈ మహాసభ జరుపుకుంటున్నాం. మనమందరము తిరిగి ఒక పర్యాయం కలుసుకున్నందులకు నేనెంతో సంతోషిస్తున్నాను. మనం కొన్ని కారణాల వలన ఈ నాలుగు సంవత్సరాలలోను యూనియన్ మహాసభను జరుపుకోలేక పోయినాము. కొత్తగూడెంలో 1944 లో యూనియన్‌కు పునాదులు వేయబడినవి. ఆనాడు కార్మికులందరిని ఒకత్రాటిపై తీసుకొని రావడానికై ఎంతో కృషి చేయవలసి వచ్చింది. 1946 లో సింగరేణి కాలరీస్ వర్కర్సు యూనియన్ స్థాపించబడింది. సంఘంలో చేరడానికి కార్మికులు ముందంజవేసే [illegible] స్థాపించి కార్మికులహక్కులకై పోరాడిన వారిలో ప్రముఖ కార్మిక నాయకుడు కీ. శే. డి. శేషగిరిరావుగారు మన మధ్య లేకపోవడం విచారకరం. మనం ఈ 13 సంవత్సరాల కాలంలో యూనియన్‌ను స్థాపించుకొని ఎన్నో ఘనమైన విజయాలను సాధించుకున్నాము. ఈ విజయాల కంతటికి కారణం కార్మికుల ఐక్యతే. కార్మికులందరు బీరుపోకుండా యూనియన్‌లో చేరి ఐక్యతను ప్రదర్శించినప్పుడే మన మాశించిన ఫలితాలు లభించగలవు."

సభా ప్రారంభానికి ముందు కీ. శే. డి. శేషగిరిరావు చిత్ర పటానికి యూనియన్ అధ్యక్షులు శ్రీ టి. బి. విఠలరావు (యం. పి.) గారు పూలమాలలను వేశారు.

శ్రీ మగ్దుం మొహియుద్దీన్, శ్రీకొట్ల సత్యనారాయణగార్లు రాలేకపోయినందున శ్రీ టి బి. విఠలరావు గారు సభను ప్రారంభించారు.

ప్రముఖ కార్మిక నాయకుడు, శ్రీ చక్కరై చెట్టియార్ మృతికి సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ ఒక తీర్మానాన్ని సభలో ఆమోదించారు. ఒక నిమిషంపాటు అందరూ లేచి మౌనంగా నిలబడ్డారు.

హైస్కూళ్లలో సాంవత్సరిక పరీక్షల 2వ జాబితావుండదా?

విజయవాడ, జూలై 2

ప్రతి సారి సాంవత్సరిక పరీక్షా ఫలితాలు ప్రకటించినతరువాత కొన్ని విషయాలలో నిర్ణీత మార్కులురాని విద్యార్థులను గత అర్ధ సంవత్సరపు మార్కులుజూసి సరాసరికట్టి రెండవ జాబితా ప్రకటిస్తూ వచ్చారు.

ఈ సంవత్సరంకూడా సాంవత్సరిక, అర్ధ సంవత్సర పరీక్షలలోని మార్కులుచూసి జిల్లా విద్యాశాఖాధికారి అనుమతితో రెండవ జాబితా ప్రకటిస్తారని ఒక పత్రికా ప్రకటనను ఇటీవల ప్రభుత్వం జారీ చేసింది. అయితే స్కూళ్ళకువచ్చిన సర్క్యులర్‌లో మాత్రం ఈ ఉత్తర్వులు వేరువిధంగా వున్నాయి.

ఆ ఉత్తరువుల ప్రకారం అయా స్కూళ్లలో క్యుమ్యులేటివ్ రికార్డులు (క్లాసు, టెర్మినల్, అర్ధ సంవత్సర, సాంవత్సరిక పరీక్షల మార్కులు తెలిపే రికార్డులు) చూసి జిల్లా విద్యాశాఖాధికారి అనుమతితో గాని ఫలితాలు ప్రకటించడానికి వీలుపడదు. ఇలా క్యుమ్యులేటివ్ రికార్డులు భద్రపర్చడం క్యాంపు ప్రయాసలతో కూడినపని. అలా జిల్లాకు ఒక స్కూలు మాత్రమే రికార్డులు కల్గివున్నాయి.

విజయవాడలో గాంధీజీ పురపాలక సంఘోన్నతపాఠశాల ఈరిజిష్టర్లు తయారుచేయించింది గాని,అవి ఇంకా ఆ స్థాయిలకురాలేదు. ఈ కారణంవల్ల ప్రతిస్కూలులోను షుమారు 30 నుంచి 60 మంది వరకు రెండవ జాబితా ప్రకటించనందువల్ల తమ ఫలితాలు తెలియక అయోమయ స్థితిలో వున్నారు.

విజయనగరం మునిసిపల్ చైర్మన్ శ్రీ అప్పన్నదొరగారు, ఎం. ఎల్. సి. గా ఎన్నికైన సందర్భంలో మునిసిపల్ ఎంప్లాయీస్ అసోసియేషన్‌వారు సన్మానసభ జరిపారు.

పెనుకొండ తాలూకా రైతుసంఘ సమావేశం

బుక్కపట్నం, జూలై 1

అనంతపురంజిల్లా పెనుకొండ తాలూకా రైతుసంఘ కౌన్సిల్ విస్తృత సమావేశం బుక్కపట్నంలో శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది.

తాలూకా రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. కోనారెడ్డిగారి మృతికి సంతాపం ప్రకటించారు. శ్రీ యం. చింతలయ్యగారు ప్రధాన కార్యదర్శిగా, శ్రీ వై. సత్యనారాయణరెడ్డిగారు సహాయ కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

టైపురైటింగ్ పరీక్షా ఫలితాల ప్రకటనలో విలంబనం

విజయవాడ, జూలై 2

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత ఏప్రియల్ మాసంలో జరిపిన టైపు రైటింగ్, షార్టుహేండ్ పరీక్షా ఫలితాలు ఇంతవరకూ ప్రకటింపబడనందున ఆ పరీక్షలకు హాజరైన వారు చాలా ఆందోళన చెందుతున్నారు. ఈ ఫలితాలు ప్రకటించిన తర్వాత పరీక్షఅయినవారు ప్రాక్టికల్ పరీక్షకు కూర్చోవలసి వుంటుంది. మళ్ళీ అక్టోబరు పరీక్షలకు దరఖాస్తు పెట్టే రోజులు కూడా దగ్గిరపడుతున్నాయి. క్రిందటిసారి కూడా ఈ పరీక్షా ఫలితాలు ప్రకటించడంలో విపరీతమైన కాలయాపన జరిగింది. విజయవాడలో 300 మంది దాకా ఈ పరీక్షలకు హాజరైనవారున్నారు. ఆంధ్రలో 8,000 దాకా వుంటారు.

అల్యూమినియం కంపెనీ మూసివేత

విజయనగరంలో

విజయనగరం, జూలై 1

విజయనగరం అల్యూమినియం కంపెనీ యజమాని శ్రీ బూర అప్పల నరసయ్యగారు నిన్నటినుండి కంపెనీని మూసివేశారు.

విశాఖపట్నంనుండి ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్ జూన్ 25వ తేదీన వచ్చి అల్యూమినియం కంపెనీని చూశారు. చట్ట ప్రకారం కార్మికులకు ప్రతి 20 రోజులకు ఒకరోజు సెలవు ముదరా కూలీ వెంటనే యివ్వాలనీ, లేనియెడల కేసు పెడతానని హెచ్చరించారు. కార్మికులకు వుండవలసిన సౌకర్యాలు లేనందున రిమార్కులు వ్రాసి వెళ్ళారు.

అప్పటినుండి కార్మికులతో విడివిడిగా పని చేయించడానికి ప్రయత్నిస్తూ విఫలమైనందున నిన్నటి రోజు మొత్తం పనివారందరికీ "పని లేదుపొమ్మని" చెప్పి మూసివేశారు. కార్మికులు, సంఘం పెట్టుకున్నారనే కక్షతో నీవిధంగా చేస్తున్నారు.

గుంటూరు హోటల్ సమ్మె విరమణ

కార్మికులకు నెల జీతం నష్టపరిహారం

గుంటూరు, జూలై 1

గుంటూరు శ్రీ శంకర్ విలాస్ హోటల్ కార్మికుల తగాదాను గురించి పట్టణ ప్రముఖులు, కార్మిక నాయకులు, యజమానుల ప్రతినిధులు నిన్నటిరోజు లేబర్ ఆఫీసర్ సమక్షంలో జరిపిన సంప్రతింపుల ఫలితంగా కార్మికులకు నెలజీతం నష్టపరిహారం ఇవ్వడానికి యజమానులు అంగీకరించారు. అందువల్ల సమ్మె విరమింపబడింది.

శ్రీ శంకర విలాస్ యజమాని అక్రమంగా మే 27 వ తేదీన ఇద్దరు కార్మికులను తొలగించినందువల్ల కార్మికులు 28 రోజులు శాంతియుత సత్యాగ్రహం జరిపారు.

తమ కోర్కెలను బలపరుస్తూ, అన్నివిధాల సహాయ సానుభూతులు అందజేసిన హైద్రాబాద్, మద్రాసు, విజయవాడ, అమలాపురం హోటల్ కార్మికులకు, రు. 800 లు ఆర్థిక సహాయం చేసిన గుంటూరు పట్టణ హోటల్ కార్మికులకు, పూర్తి తోడ్పాటు యిచ్చిన ఇతరేతర కార్మికులకు వీరు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

గ్రామ సహాయక శిక్షణ శిబిరం

కడవకుదురు, జూలై 2

వేటపాలెం బ్లాక్ డెవలప్‌మెంటు వారి 6 వ గ్రామ సహాయక శిక్షణ శిబిరం కడవకుదురు గ్రామంలో జూన్ 28, 29, 30 తేదీలలో జరిగింది. శ్రీ బ్రహ్మయ్యగారు పతాక ప్రతిష్ఠాపన చేశారు. శ్రీ మల్లాది వెంకటనారాయణగారు శిబిరాన్ని ప్రారంభించారు.

తమిళనాడు ప్రజాసోషలిస్టుపార్టీ నాలుగవ మహాసభ మద్రాసులో సెప్టెంబరు 13, 14 తేదీల్లో జరుగుతుంది.

లేఖలు

ఓవల్టిన్, బార్లోవా ధరల్లో తేడా

మహాశయా,

దేశంలో ఓవల్టిన్ ధర విపరీతంగా పెరిగింది. రు 4-4-0 కు అమ్మే డబ్బా యీనాడు విజయవాడలో రు 8-8-0 కు అమ్ముతోంది. పిల్లలకు, వ్యాధిగ్రస్తులకు, బలహీనులకు ఎంతో అవసరమైన యీ వస్తువు ధర కొద్దిమాసాల్లో రెట్టింపు కావడం మధ్యతరగతి కుటుంబాలకు చాలా బాధాకరంగా ఉంది.

రెండోవైపు అంతకన్నా శ్రేష్టమైన, డాక్టర్లచే ప్రశంసింపబడుతున్న 'బార్లోవా' అనే పేరుగల ఓవల్టిన్‌డబ్బా రు.4-4-0 ! కాని యిది బొంబాయిలోతప్ప మరెక్కడా దొరకడంలేదు. అదైనా చాల పరిమితంగానే.

రెండు పేర్లతో రెండు కంపెనీలు తయారుచేసిన సరుకు ఒకటి చౌకగాను, మరొకటి ప్రియంగాను లభిస్తూంటే, చౌకగాలభించే దాన్ని కొనుక్కొనేందుకు మనం నోచుకోలేదు ! ప్రియంగా లభించే సరుకునే కొనుక్కోవలసినగతి మనకు పట్టింది!

భారత ప్రభుత్వం దిగుమతి లైసెన్సు లివ్వడంలో అనుసరిస్తున్న అవకతవక విధానమే యిందుకు కారణం. ఓవల్టిన్, బార్లోవా రెండూ ఇంగ్లండులోనే తయారవుతున్నాయి.

ఆ రెండిటిలోను ఏది చౌకగా లభిస్తుందో దానికే సహజంగా దిగుమతి లైసెన్సు లివ్వాలి. ఈసామాన్య విషయాన్ని భారత ప్రభుత్వం గుర్తించలేదో — గుర్తించినా దిగుమతిలైసెన్సులిచ్చే ఉన్నతాధికారులు దేశక్షేమంకన్నా తమకు విదేశీకంపెనీ లిచ్చే 'సౌకర్యాల' కెక్కువ ప్రాముఖ్యంయివ్వడంవల్లనో చౌకగా లభించే సరుకుఉండగా రెట్టింపుధర పెట్టి రెండవసరుకు కొనుక్కోవలసి వస్తూంది.

ఈ దారుణ పరిస్థితిని తొలగించేందుకు వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇట్లు,
ఎం. వెంకటేశ్వరరావు,
విజయవాడ.

చోడవరం తాలూకాలో అనావృష్టి

మహాశయా,

ఈ సంవత్సరం సకాలమునకు వర్షములు కురవకపోవుటచే చోడవరం తాలూకాలో పునాసపంటలు దెబ్బతిన్నవి. ఇప్పటికి గంటి, చోడి, విత్తనములుపోయలేదు. ప్రజలుపునాసపంటపై ఆధారపడి యుండుట వలన వారి ఆశలన్నీ నిరాశలైనవి. ఈ తాలూకాలో చెరకుపంట విస్తారము. సకాలములో వర్షములు లేకపోవుటచే తోటలు మాడిపోయినవి.

చోడువాడ అనే గ్రామంలోమంచి నీళ్ళ కరువు అధికంగా వున్నది. ఈ గ్రామంలో గల 9 నూతులు, ఒక చెరువు ఎండిపోయినవి. ఈ గ్రామమునకు ఒక మైలుదూరంలో "గెడ్డ" వున్నది. అచ్చట గోతులు త్రవ్వి, అచ్చటి నీటితో ప్రజలు జీవించుచున్నారు. ప్రభుత్వం బోరింగు ఏర్పాట్లు చేసినచో నీటి ఎద్దడి తగ్గును.

ఇట్లు,
యం. బాపునాయుడు.

పి. డబ్ల్యు. డి. సూపర్‌వైజర్ దౌర్జన్యం

మహాశయా,

ఈ నెల 27 న 2 గంటలకు ఇంజన్ డ్రైవరు అంజయ్యను, మిర్యాలగూడెం పి. డబ్ల్యు. డి. సూపర్ వైజరు విశ్వనాధం బండబూతులు తిట్టాడు. అంజయ్య తనలో ఏదైన తప్పు జరిగితే పై అధికార్లకు రిపోర్టుచేయండి కాని అనవసరంగా తన్ను తిట్టవద్దని మందలించగా సూపర్‌వైజరు తన కాలి చెప్పుతీసుకొని అంజయ్యగారిని చెంపమీద కొట్టినాడు. అంజయ్య యేదైనా తప్పు చేసినా రూలు ప్రకారం శిక్ష వేయాలి. లేక పై అధికార్లకు రిపోర్టు చేయాలి. ఉద్యోగస్థులు క్రిందివారిని తిట్టడమూ, తిట్టవద్దని గట్టిగా మందలించితే దెబ్బలు కొట్టడము యెక్కడి న్యాయం.

ఇట్లు,
షేక్ ఇమాం,
కోదాడు, పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి.

హరిజనుల సహకార సంఘాలపట్ల అధికారుల అశ్రద్ధ

జొన్నగిరి, జూన్ 26

పత్తికొండ తాలూకా జొన్నగిరి గ్రామం హరిజనులు 6 వందలరూపాయలు వాటాధనం వసూలుచేసి, సహకార సంఘాన్ని నిర్మించుకోవడానికై సహకార శాఖాధికారులకు దరఖాస్తు పంపుకొన్నారు. 4 నెలలు అయినా వీరి సంఘం రిజిస్టరు చేయడానికిఅధికారులుపూనుకోలేదు. ఈ సంఘంలో వాటాదారులుగా చేరిన హరిజనుల ఆస్తి పట్టీ వివరాలు అధికారులకు ఇవ్వడానికి కరణం నిరాకరిస్తున్నాడు. ఈ విషయంలో ఎవరికి చెల్లించవలసిన ముడుపు వారికి చెల్లించేవరకుసంఘం రిజిష్టరు కావడం కల్ల అని అధికారులంటున్నారని తెలుస్తోంది.

మీకు అధిక శక్తి ఉండవలెను



మీరు అశ్రద్ధగానుండి అలసియున్నారా? మీరు జవసత్వ హీనంగానున్నారా? అయితే మీకు గ్లూకోవిటా కావాలి గ్లూకోవిటా మీకు శక్తినికలిగిస్తుంది. గ్లూకోవిటాయందు తక్షణం జీర్ణమగునట్టి రూపంలో ముఖ్యావశ్యకమైన నెత్తురు-చక్కెర ఉన్నది—కావున గ్లూకోవిటా మీకు కావలసినప్పుడల్లా మీకు అవసరమైనటువంటి శక్తిని,జవసత్వములను గలిగించును. గ్లూకోవిటా యందున్న విటమినులు మిమ్ములను బలంగాను, జవసత్వంగాను ఆరోగ్యంగాను వుంచును.

గ్లూకోవిటా
తక్షణ శక్తిని కలిగించును

కార్న్ (ప్రాడక్ట్స్) కో., (ఇండియా) ప్రయివేట్ లి.,
బొంబాయి-1

ఏజెంట్లు: [illegible] & కో లిమిటెడ్

ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణా చర్యలు

అయిదుగురికి సస్పెన్షన్, 20 మందికి సంజాయిషీ చెప్పమని నోటీసులు

హైదరాబాద్, జూలై 2

క్రమశిక్షణను ఉల్లంఘించారన్న కారణంతో అయిదుగురు కాంగ్రెసు వాదులను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సస్పెండ్ చేసింది. మరో 20 మంది కాంగ్రెసు వాదులకు వారిపై ఎందుకు చర్య తీసుకోరాదో సంజాయిషీ చెప్పుకోవలసిందిగా నోటీసులను పంపినట్లు తెలుస్తోంది.

ఇటీవల ఎగువసభకు జరిగిన ఎన్నికల్లో స్థానిక సంస్థల నియోజక వర్గాలనుండి స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేసిన శ్రీ టి. రాఘవదాస్ (శ్రీకాకుళం) శ్రీ లోకిరెడ్డి (కర్నూలు) గార్లనూ, కరీమ్‌నగర్ జిల్లాకు చెందిన శ్రీ రామకృష్ణయ్య మరి ఇద్దరినీ కాంగ్రెసు నుండి సస్పెండ్ చేశారు.

ఈ క్రింది కాంగ్రెసువాదులకు సంజాయిషీ పంపవలసిందిగా నోటీసులు జారీచేసినట్లు తెలుస్తోంది:

పుట్టా సుబ్బయ్య, కాదిన సుబ్బారావు, చిన్నకేశవరెడ్డి, వెంకటరత్నం, గ్రామ్మిడి లింగరాజు, బొజ్జా నరసింహులు, గడియం కృష్ణారెడ్డి, వెంకటరాజేశ్వర జోషి, టి. కృష్ణ మోహన్ దాస్, యస్. సిద్దయ్య, నారాయణం, టి. ఆర్. గుప్త, చవ్వా బాలిరెడ్డి, కొల్లం రామమూర్తి, శ్రీమతి కొమ్మారెడ్డి నీలకంఠేశ్వరమ్మ.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డిగారు పత్రికల వారితో మాట్లాడుతూ 24 మంది కాంగ్రెసువాదులు పార్టీ క్రమశిక్షణను వుల్లంఘించారని తెలిపారు.

ఎన్నికల ఫలితాలు వూహించినట్లే వున్నాయనీ, తాము ఆశించిన స్థానాన్ని గెలుచుకోగలిగామనీ శ్రీ రెడ్డిగారన్నారు.

శ్రీకాకుళం జిల్లాలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన శ్రీ టి. రాఘవదాస్‌ను గౌతు లచ్చన్నగారు పూర్తిగా బలపరచి ఆయన విజయం కోసం పనిచేశారని కూడా శ్రీ రంగారెడ్డిగారు పత్రికలవారితో బహిరంగంగానే తెలిపారు.

పట్టభద్రుల నియోజక వర్గాల నుండి ఎన్నికైన శ్రీ యస్. వెంకట సుబ్బయ్య (కర్నూలు), యమ్. వి. కృష్ణారెడ్డి (నెల్లూరు), యస్. బి. పి. సత్యనారాయణ (తూర్పుగోదావరి), యమ్. ఆనందం (హైదరాబాద్) గార్లు కాంగ్రెసు వాదులని శ్రీ పిడతల రంగారెడ్డిగారు పేర్కొన్నారు.

శ్రీమతి శాస్త్రి సీతామహాలక్ష్మి కాంగ్రెసు సానుభూతి పరురాలన్నారు. ఉపాధ్యాయ నియోజక వర్గాలనుండి ఎన్నికైన వారిలో కాంగ్రెసు సానుభూతిపరులు ఒకరిద్దరు వుండవచ్చునన్నారు.

మొన్నటి ఎగువసభ ఎన్నికలలో కాంగ్రెసుపార్టీలోని మంత్రివర్గం గ్రూపువారు శ్రీ బెండి కూర్మన్నను బలపరచారన్న ఆరోపణలో ఏమాత్రం సత్యంలేదని రంగారెడ్డిగారన్నారు. ఆయనకు సోషలిస్టు పార్టీ వారి వోట్లు కొన్ని లభించాయని తెలిపారు.

(వి. వి.)

* * *

దేవికుళం ఉపఎన్నిక నిర్వహణకు 63,237 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి ఖర్చు అయిందని కేరళ ముఖ్యమంత్రి శాసన సభలో చెప్పారు.

జిల్లా కాంగ్రెసు కమిటీల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం

జులై 19, 20 తేదీల్లో

హైదరాబాద్, జూలై 2

ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లా కాంగ్రెసు కమిటీల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం హైదరాబాద్‌లో జూలై 19, 20 తేదీల్లో జరుగుతుంది. ఈ సమావేశంలో రాష్ట్రంలో కాంగ్రెసు సంస్థను బలపరచుకోవడానికి తీసుకోవలసిన చర్యలను గురించి చర్చిస్తారు.

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి ఈ సమావేశంలో ప్రసంగిస్తారు.

ఆంధ్ర ప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల ద్వితీయ మహాసభ

హైద్రాబాద్‌లో

8, 9, 10 తేదీల్లో

హైదరాబాద్, జూలై 2

ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య ద్వితీయ మహాసభను హైదరాబాద్‌లో జూలై 8 వ తేదీన రాష్ట్ర ప్రణాళికా మంత్రి శ్రీ వి. బి. రాజు ప్రారంభిస్తారు. పార్లమెంటు సభ్యుడు డాక్టర్ [illegible] దూత్ గార్ ప్రసంగిస్తారు. ప్రతినిధుల సమావేశం 9, 10 తేదీల్లో జరుగుతుంది.

* * *

తిరువనంతపురం, జూలై 2

కేరళ అసెంబ్లీలో ఈ రోజు మూడు బిల్లులను ఆమోదించారు. మరొక బిల్లును సిఫారసుల సంఘానికి నివేదించారు. అయిదవ బిల్లుపై [illegible] చర్చ జరిపారు.

ఈ రోజు ప్యాసైన మూడు బిల్లులు ఇవి: తిరువాన్కూరు-కొచ్చిన్ మత సంస్థల (సవరణ) బిల్లు; కేరళ విద్యుచ్ఛక్తి సుంకం (సవరణ) బిల్లు; కేరళ భూముల అప్పగింత బిల్లు.

యూనివర్సిటీ బిల్లు

(1 వ పేజీ తరువాయి)

ఇవ్వడం విద్యావిషయాల్లో వారు జోక్యం చేసుకోడానికి దారితీస్తుంది. పైగా ఎవరైనా సెనేటును పూర్తిగా లోబరచుకోవాలనుకొంటే, ఒక లక్ష రూపాయలు ఖర్చుపెడితే చాలు. సెనేటును కొనివేయవచ్చు. ఇలాంటి అవకాశాలను ఇందులో ఏర్పాటు చేయడం చాల విపరీతంగా వుంది.

మరొక విషయం: ఈ డబ్బు కట్టినవారు స్వయంగా హాజరు కానక్కరలేదట. వారు తమ ప్రతినిధులను పంపుకోవచ్చునట.

ఈ పద్ధతిని రాధాకృష్ణగారి నాయకత్వాన విశ్వవిద్యాలయ కమిషన్ తీవ్రంగా విమర్శించింది. ఈ విధానాన్ని మా పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. అసలు సెనేటులో నామినేటెడ్ సభ్యులెవరూ ఉండరాదు.

ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం పెంచాలి

పట్టభద్రులకు సెనేటులో పదిహేను స్థానాలిచ్చారు. కొంత ఎక్కువైనప్పటికి సరే అనుకున్నా, ఉపాధ్యాయులకు మరీ తక్కువ ప్రాతినిధ్యం ఇవ్వడం సరికాదు. ఉపాధ్యాయుల ప్రాతినిధ్యాన్ని పెంచాలి. అంతేకాకుండా వీరిని నామినేట్ చేసే పద్ధతిని మార్చి, ఉపాధ్యాయులు ఎన్నుకొనే పద్ధతిని ప్రవేశపెట్టాలి.

స్థానికసంస్థల విషయంలో, జిల్లాకు ఒక ప్రతినిధి చొప్పున యిచ్చారు. పంచాయితీ సభ్యుల దగ్గరనుండి అందరూ కలిసి ముగ్గురిని ఎన్నుకొనేటట్లుగా దీనిని సవరించాలి.

ఎక్స్‌అఫిషియో ప్రతినిధుల జాబితాలో మేయర్లను ఎందుకుంచారు? జాతీయ రక్షణదళ ప్రతినిధి విశ్వవిద్యాలయ సెనేటులో ఎందుకు?

కేవలం విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్లే కాకుండా, అన్ని అనుబంధ కళాశాలల ప్రొఫెసర్లకు సెనేట్‌లో ప్రాతినిధ్యం ఉండాలి.

సిండికేటులో సెనేటునుండి ఎన్నికయి వచ్చే ప్రతినిధులసంఖ్యను నాలుగునుండి ఎనిమిదికి పెంచాలి.

ప్రొఫెసర్లను నియమించేటప్పుడు రాజకీయ వివక్షత చూపటం పరిపాటి అయిపోయింది. అటువంటి వివక్షత చూపడానికి నిబంధనావళిలోకూడా సందు ఉంచారు. కుల మత తదితర వివక్షతలు చూపకూడదని చెప్పుకోవడం గొప్పకాదు. అవి [illegible] వీళ్ళకు గొప్పవిషయం అయితే కావచ్చు. ప్రతిపక్షాలను ఎలా చూస్తారనేది నేటి ప్రజాస్వామ్యానికి గీటురాయి.

బోధనా భాష

విశ్వవిద్యాలయాల్లో బోధనాభాష ఏమిటి? అసలు అధికార భాష ఏమిటి? ఈ రెండు విషయాల్లో ప్రభుత్వ విధానం ఏమిటో మాకు తెలియడం లేదు. తెలంగాణా ప్రాంతాల్లో భాషా విషయంలో మేము పలుబాధలు ఇదివరకు పడ్డాము. తెలుగులో విద్యాబోధ చేసిన ఒక బాలికా ఉన్నత పాఠశాలను ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇదివరలో గుర్తించ నిరాకరించింది. అప్పుడు మా నెత్తిమీద ఉర్దూ రుద్దబడితే యిప్పుడు మీరువచ్చి ఇంగ్లీష్‌ను రుద్దుతున్నారు. యస్. యస్. యల్. సి. వరకు తెలుగులో చదివి ఆపైన అమాంతంగా ఇంగ్లీషులోకి దూకడం విద్యార్థులకు చాల కష్టంగా ఉంది.

మొత్తంమీద బిల్లులు ఏ దృష్టితో చూచినా అసంతృప్తికరంగా ఉన్నాయి.

35 వేలు పెట్టి జింకు రేకులు కొంటే స్టోర్సుకే చేరని వైనం

ప్రజాధనం దుర్వినియోగమవుతూన్న తీరుపై అంచనాల సంఘం ఆక్షేపణ

హైదరాబాద్, జూలై 1

ప్రజాధనం ఎలా దుర్వినియోగమవుతున్నదో తెలియజేసే దారుణమైన ఒక ఉదంతాన్ని ఆంధ్రప్రదేశ్ అంచనాల సంఘం తన అయిదవ నివేదికలో బయటపెట్టింది.

35,283 రూపాయలు ఖరీదు చేసే జింకురేకుల కొనుగోలుకు సంబంధించిన విషయమిది. స్టోర్సు డిపార్టుమెంటుకోసం ఈ రేకులను ఇంతవిలువకు కొన్నట్లు, అవి "అందినట్లు", "తనిఖీ అయినట్లు", "అంతా సరిగానే వున్నట్లు" కాగితాలు అంటున్నాయి. కాని, అవి స్టోర్సు డిపార్టుమెంటుకు చేరనేలేదని నివేదికలో వెల్లడిచేశారు. స్టోర్సు అధికారి వీటిని కైంకర్యం చేసేశాడని అనుకుంటున్నారు. అతనిప్పుడు పత్తాలేకుండా పోయాడు. ఏలాంటి బాధ్యతాయుత స్థానంలోనూ ఉండరాదని పి.డబ్ల్యు.డి. శాఖవారు ఖచ్చితంగా హెచ్చరించినప్పటికీ అతనిని ఆ పదవికి నియమించారు.

అంతకన్నా ఆశ్చర్యమయినవిషయమేమంటే రాష్ట్రప్రభుత్వపు వైఖరి. రాష్ట్ర ప్రభుత్వం దీనిని గురించి ఏలాంటి దర్యాప్తు జరిపించడానికి పూనుకొనక పోగా, "ఈ కొనుగోలంతా రద్దుచేయవలసి ఉంటుంది" అని ప్రభుత్వం నిర్ణయించుకున్నదని అంచనాల సంఘం తెలిపింది.

దీనిని గురించి దర్యాప్తు జరిపించాలనీ, ఈ సొమ్మును రాబట్టడానికి ప్రయత్నించాలనీ సంఘం గట్టిగా సూచించింది.

గోదావరి ఉత్తరకాలువ (కడెమ్) ప్రాజెక్టు అధికారులు 39,500 రూపాయలుపెట్టి రెండు క్రేన్లను ఎనిమిదేళ్ల క్రితం కొనుక్కొన్నారు. ఎనిమిదేళ్లు గడిచిపోయినా వీటిలో ఒకటి ఈనాటికీ ప్రాజెక్టుదగ్గరకు చేరలేదు. అంతే కాదు. పనిచేయుస్థితిలో ఉన్నదని మెకానికల్ ఇంజనీరు సర్టిఫికేటు ఇచ్చిన ఆ రెండవ క్రేను కూడా ఇంతవరకు పనిచేసినపాపాన పోలేదని ఆంధ్ర శాసనసభ అంచనాల సంఘంవారు తమ అయిదవ నివేదికలో వెల్లడిచేశారు.

ఈ కొనుగోలు ప్రభుత్వం దగ్గర నుంచి ప్రత్యేక అనుమతి లేకుండా జరిగిందనీ, ఇది ఆక్షేపణీయమనీ నివేదికలో ఖండించారు.

కడెమ్ ప్రాజెక్టుకోసం కొన్న ఈ క్రేను ప్రాజెక్టు ప్రదేశానికి కాకుండా, బేగంపేట విమానాశ్రయానికి కేంద్ర ప్రభుత్వపు పనేదో చేయడానికి మళ్ళించబడిందనీ, అక్కడనుంచి అది తిరిగి [illegible] పడివున్నదనీ నివేదికలో వెల్లడి చేశారు.

ఇంజనీరు ప్రవర్తన

లోపాలున్న రెండవ క్రేను బాగా ఉన్నదని సర్టిఫికేటు ఇవ్వడమే కాకుండా, ఖరీదు త్వరగా చెల్లించేలా చేయడంలో కూడా ప్రభుత్వపు మెకానికల్ యింజనీరు అసాధారణమైన శ్రద్ధ చూపారని ఈ నివేదికలో వెల్లడిచేశారు. ఈయన ప్రవర్తన చాల ఆశ్చర్యకరమన్నారు.

ఈ వ్యవహారానికంతటికీ బాధ్యులెవరో నిర్ణయించేందుకు ప్రభుత్వం ఒక విచారణ సంఘాన్ని నియమించాలని నివేదికలో సూచించారు.

టాటా కంపెనీనుండి 7662 రూపాయల విలువచేసే వస్తువులను కొన్నారు. అలాంటి సామగ్రి ఏమీ తమకు అందలేదని స్టోరుఖాతా వారంటున్నారు. టాటా కంపెనీవారిప్పుడు ప్రభుత్వంమీద దావా వేశారు.

ఒక కంట్రాక్టరుకి యివ్వవలసిన సొమ్ముకన్నా యిరవై వేల రూపాయలు అదనంగా చెల్లించారు. మరొక కంట్రాక్టరుకి రెండుసార్లు కంట్రాక్టు సొమ్మును చెల్లించారు. అధికారులు ఈ రెండిటినీ సమర్థిస్తున్నారు. (వి. వి)

కావలెను!

మా ఉలెన్, మరియు పిల్కు గుడ్డలు అమ్ముటకు, కమిషన్‌పైగాని లేక జీతముపైగాని ఏజంట్లు కావలెను.

షరతులు, పద్ధతులు ఉచితం.

Asian Textile Mills, Ludhiana

హా మామా! హో మామా!! ఈ మామా!!!

అనుపాటతో రాజ్‌కపూర్ మిమ్మల్ని ముగ్ధుల్నిచేస్తాడు

2వ వారం
శ్రీ శేష్‌మహల్
విజయవాడ.

రూపకళా పిక్చర్సు వారి
పర్‌వరిష్
(హిందీ)

రాజ్‌కపూర్ - మాలాసిన్హా - లలితాపావర్

మ్యూజిక్ : దత్తారామ్

—నవయుగ


నేడే చూడండి!
జలరుహా వారి
రాజనందిని
మాటలు,పాటలు.. మల్లాది రామకృష్ణశాస్త్రి * సంగీతం.. టి.వి.రాజు
దర్శకత్వము... వేదాంతం రాఘవయ్య
రిలీజ్

సంపాదకవర్గం : మోటూరు హనుమంతరావు (అధ్యక్షుడు); కాట్రగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరి బలరామమూర్తి - ఎడిటర్, ప్రింటర్, & పబ్లిషర్ : విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్సు, విజయవాడ - 2.